నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

ఐఎన్ఎస్ జలాశ్వ విన్యాసాలు- ఆర్మీ, ఐఏఎఫ్‌తో సంయుక్తంగా డ్రిల్స్

న్యూఢిల్లీ, మే 23:సైనికుల్ని పెద్ద సంఖ్యలో తరలించే ఐఎన్ఎస్ జలాశ్వ యుద్ధ నౌక పలు విన్యాసాలు చేసింది. గుజరాత్ సముద్ర తీరంలోని గల్ఫ్ ఆఫ్ కచ్ ప్రాంతంలో ఆర్మీ, వాయు సేనతో కలిసి సంయుక్తంగా డ్రిల్స్ నిర్వహించింది. దేశ సముద్ర తీర ప్రాంతం పరిరక్షణ, జాతీయ భద్రతను పెంపొందించడానికి తీర ప్రాంతాలతోపాటు హిందూ మహాసముద్రం కాగా, ఐఎన్ఎస్ జలాశ్వ, ఉభయచర రవాణా రేవు వంటింది. 2005లో ఆరు సీకోర్‌స్కై ఎస్‌హెచ్-3 సీ కింగ్ హెలికాప్టర్లతో సహా ఈ యుద్ధ నౌకను అమెరికా నుంచి భారత్ కొనుగోలు చేసింది. 2007 జూన్ 22 నుంచి భారత నౌకా దళానికి సేవలందిస్తున్నది. అమెరికా నుంచి భారత్ కొనుగోలు చేసిన ఏకైన యుద్ధ నౌక ఐఎన్ఎస్ జలాశ్వ. ఆంధ్ర ప్రదేశ్ విశాఖపట్నంలోని ఈస్టర్న్ నేవల్ కమాండ్ కింద ఇది సేవలందిస్తున్నది.

మరోవైపు ఇండియన్ నేవీ, బంగ్లాదేశ్ నేవీ కోఆర్డినేటెడ్ పెట్రోల్ (అూఖీఖు) నాల్గవ ఎడిషన్ ఆదివారం ప్రారంభమైంది. ఉత్తర బంగాళాఖాతంలో ప్రారంభమైన ఈ డ్రిల్ సోమవారం కూడా కొనసాగింది. భారత నావికా దళానికి చెందిన స్వదేశీ యుద్ధ నౌకలు, ఐఎన్ఎస్ కోరా, ఐఎన్ఎస్ సుమిధాతోపాటు బంగ్లాదేశ్ నౌకాదళానికి చెందిన బీఎన్ఎస్ అలీ హైదర్, బీఎన్ఎస్ అబు ఉబైదా యుద్ధ నౌకలు ఈ పెట్రోలింగ్‌లో పాల్గొన్నాయి.

హైదరాబాద్ మంగళవారం 24-5-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 234 పేజీలు:4 వెల: రూ.1/-

తైవాన్‌ను ఆక్రమిస్తే.. చైనాను అడ్డుకుంటాం: బైడెన్

టోక్యో, మే 23: అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ చైనాకు వార్నింగ్ ఇచ్చారు. ఒకవేళ తైవాన్‌ను చైనా ఆక్రమిస్తే, అప్పుడు తాము సైనికపరంగా చైనాను అడ్డుకుంటామని ఆయన అన్నారు. టోక్యోలో పర్యటిస్తున్న బైడెన్ ఓ సమావేశంలో మాట్లాడారు. వన్ చైనా పాలసీని తాము అంగీకరిస్తామని, ఆ ఒప్పందంపై సంతకం చేశామని, కానీ బలవంతంగా తైవాన్‌ను లాక్కునేందుకు చూస్తే, దాన్ని అడ్డుకుంటామని బైడెన్ అన్నారు. ఒకవేళ చైనా అలా చేస్తే అప్పుడు ఈ ప్రాంతంలో శాంతి లోపిస్తుందని, ఉక్రెయిన్ తరహాలో ఇక్కడ కూడా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని బైడెన్ అన్నారు. ఉక్రెయిన్‌లో జరుగుతున్న అక్కత్యాలకు పుతిన్ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని, రష్యా సుదీర్ఘకాలం ఆ మూల్యాన్ని చెల్లించాల్సి ఉంటుందని బైడెన్ అన్నారు. బలవంతంగా తైవాన్‌ను ఆక్రమించే న్యాయపరమైన హక్కు చైనాకు లేదని బైడెన్ అన్నారు.

రోజుకు 100 మంది చనిపోతున్నారు: జెలెన్‌స్కీ

కీవ్, మే 23: ఉక్రెయిన్ తూర్పు సరిహద్దుల్లో ప్రతి రోజు 50 నుంచి 100 మంది మరణిస్తున్నారని ఆ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాణాలు కోల్పోయినవారంతా దేశాన్ని రక్షిస్తున్నవారే అన్నారు. డాన్‌బాస్ ప్రాంతంలో రష్యా దళాలు భీకరంగా యుద్ధం చేస్తున్న విషయం తెలిసిందే. సివెరొడోనస్కీ నగరంపై రష్యా బలగాలు ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ఇక స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సును ఉద్దేశించి జెలెన్‌స్కీ మాట్లాడనున్నారు. ఈ సమావేశాలకు రష్యా అధికారులు వెళ్లడం లేదు. ఉక్రెయిన్ ప్రతినిధి బృందం వెళ్లినట్లు తెలుస్తోంది.

రాజ్యసభ టీఆర్ఎస్ సభ్యుడిగా గాయత్రి రవి ఏకగ్రీవ ఎన్నిక

హైదరాబాద్, మే 23: రాజ్యసభ టీఆర్ఎస్ సభ్యుడిగా వద్దిరాజు రవిచంద్ర(గాయత్రి రవి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి వద్దిరాజు రవిచంద్ర ఎన్నిక పత్రాన్ని స్వీకరించారు. రాజ్యసభ ఉప ఎన్నికకు నామినేషన్ల ఉపసంహరణ గడువు నేటితో ముగిసింది. సమాజ్‌వాదీ పార్టీకి చెందిన జాజుల భాస్కర్, స్వతంత్ర అభ్యర్థి భోరజ్ కొయాల్కర్ నామినేషన్లు సక్రమంగా లేని కారణంగా తిరస్కరించినట్టు, నామినేషన్ల పరిశీలన అనంతరం ఎన్నికల అధికారి వెల్లడించిన సంగతి తెలిసిందే. దీంతో ఎవరూ పోటీ లేకపోవడంతో వద్దిరాజు రవిచంద్ర ఎన్నిక ఏకగ్రీవమైంది.

ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న బండా ప్రకాశ్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో ఖాళీ అయిన స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికకు రవి నామినేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే.

ఢిల్లీలో భారీ వర్షం.. తగ్గిన ఉష్ణోగ్రతలు

న్యూఢిల్లీ, మే 23: దేశ రాజధాని ఢిల్లీలో నిన్నటి వరకు ఎండలు దంచికొట్టిన విషయం తెలిసిందే. దీంతో అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ఢిల్లీ ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. సోమవారం ఉదయం ఢిల్లీలో భారీ వర్షం కురియడంతో.. ఉక్కపోత నుంచి కాస్త ఉపశమనం లభించింది. తెల్లవారుజామున 5:40 నుంచి 7 గంటల వరకు వర్షం కురిసింది.

ఈ సమయంలో 11 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు పడిపోయాయి. అంటే 29 డిగ్రీల నుంచి 18 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది. మరో రెండు గంటల పాటు ఢిల్లీలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.

ఇక ఉదయం కురిసిన వానకు ఢిల్లీ తడిసి ముద్దైంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి. బలమైన గాలులు వీచడం వల్ల పలు ప్రాంతాల్లో చెట్లు నేలకొరిగాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఢిల్లీ ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి పలు విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఈ క్రమంలో ప్రయాణికులు తమ సంబంధిత ఎయిర్‌లైన్‌ను సంప్రదించాలని ఎయిర్‌పోర్టు వర్గాలు సూచించాయి.

చరిత్రలో నేటినిజం



తం॥ తెలుగాదామలూ తెలుగుటన్
పెలసిన ఉస్తాదియా కు వెలుగులుదువ్వనే
"బాలి తెలుగు భాష్ర వకుంగ
నేల "పల్లా దుర్గయ్యుల్ నభినందింతున్ !!

(మే 24 ఓ.యూ. తొలి తెలుగు విద్యార్థి పల్లా దుర్గయ్య జయంతి...)

-రాధశ్రీ
సెల్: 9494481210

హైదరాబాద్‌కు 160 ఏండ్ల నాటి స్విస్ రే కంపెనీ

హైదరాబాద్, మే 23:వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) సదస్సులో పాల్గొనేందుకు స్విట్జర్లాండ్‌కు వెళ్లిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ బిజీబిజీగా గడుపుతున్నారు. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో భాగంగా తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను కేటీఆర్ వివరిస్తున్నారు. దీంతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నారు.

ఈ క్రమంలో 160 ఏండ్ల నాటి బీమా సంస్థ స్విస్ రే కంపెనీ తెలంగాణలో పెటుబడులు పెట్టేందుకు అంగీకారం తెలిపింది. ఈ సందర్భంగా ఆ కంపెనీ ప్రతినిధులు కేటీఆర్‌తో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్ కేంద్రంగా.. ప్రపంచంలోని 80 ప్రాంతాల్లో స్విస్ రే కంపెనీ తమ కార్యకలాపాలను కొనసాగిస్తోంది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా నిలిచిందని ప్రకటించడానికి సంతోషిస్తున్నానని పేర్కొన్నారు. స్విస్ రే కంపెనీకి ఘన స్వాగతం పలుకుతున్నామని తెలిపారు. ఈ ఆగస్టులో హైదరాబాద్‌లో స్విస్ రే కంపెనీ తమ కార్యకలాపాలను ప్రారంభించనుందని చెప్పారు. హైదరాబా ద్‌లో ఈ కంపెనీ 250 మందితో ప్రారం భం కానుందది. డాటా, డిజిటల్ కెపబిలిటీస్, ప్రొడక్ట్ మోడలింగ్, రిస్క్ మేనేజ్‌మెంట్ పై దృష్టి సారించనుంది. ఈ సందర్భంగా స్విస్ రే కంపెనీ ప్రతినిధులకు కేటీఆర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కొండాపూర్ ఏరియా ఆస్పత్రిలో మంత్రి హరీశ్‌రావు ఆకస్మిక తనిఖీలు..

హైదరాబాద్, మే 23:హైదరాబాద్‌లోని కొండాపూర్ ఏరియా ఆస్పత్రిలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సోమవారం ఉదయం మంత్రి హరీశ్‌రావు ఆస్పత్రికి వెళ్లి.. రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు.

ఈ క్రమంలో కొంత మంది వ్యక్తులు మంత్రిని కలిసి.. డ్రైవింగ్ లైసెన్స్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ కోసం డాక్టర్ మూర్తి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీనిపై హరీశ్‌రావు అక్కడికక్కడే విచారణ చేపట్టి.. డాక్టర్ మూర్తిని సస్పెండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే కఠిన చర్యలు ఉంటాయని మంత్రి హెచ్చరించారు.

సాధారణ డెలివరీలు పెంచాలి..

గైనకాలజీ వార్డును కూడా మంత్రి హరీశ్‌రావు పరిశీలించారు. గైనకాలజీ వార్డుల్లో నిత్యం స్కానింగ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. ఇందుకు అదనంగా మరో రెండు అల్ట్రా సౌండ్ యంత్రాలు పంపుతామని మంత్రి హామీ ఇచ్చారు. 60 శాతానికి పైగా సాధారణ డెలివరీలు కావడం పట్ల మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సంఖ్యను మరింత పెంచాలని హరీశ్‌రావు సూచించారు.

లైఫ్ సెన్సెస్ క్యాపిటల్‌గా హైదరాబాద్.. దావోస్ సదస్సులో కేటీఆర్



హైదరాబాద్, మే 23:లైఫ్ సెన్సెస్ క్యాపిటల్‌గా హైదరాబాద్ నిలిచిందని తెలంగాణ ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. స్విట్జర్లాండ్ దావోస్ వరల్డ్ ఎనానామిక్స్ ఫోరం సదస్సులో కేటీఆర్ పాల్గొన్నారు. తెలంగాణలో జరిగిన లైఫ్ సెన్సెస్ అభివృద్ధిపై సదస్సులో చర్చ జరిగింది. కేటీఆర్‌తో పాటు డాక్టర్ రెడ్డీస్ ప్రతినిధి జీవీ ప్రసాద్‌రెడ్డి, పీడబ్ల్యూసీకి చెందిన మహ్మద్ అథర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కరోనా వల్ల లైఫ్ సైన్సెస్, మెడికల్‌కు ప్రాధాన్యం పెరిగిందన్నారు. మెడికల్ రంగానికి ఊతమిచ్చేలా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రపంచపోటీ తట్టుకోవాలంటే విప్లవాత్మకమైన సంస్కరణలు అవసరమని అభిప్రాయపడ్డారు.

లైఫ్ సైన్సెస్‌లో ఇతర నగరాల కంటే హైదరాబాద్ ముందుందని కేటీఆర్ పేర్కొన్నారు. లైఫ్ సైన్స్‌లో హైదరాబాద్ తన బలాన్ని పెంచుకుంటోందని, ప్రపంచంలోనే అతిపెద్ద ఫార్మా క్లస్టర్ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ప్రపంచస్థాయిలో హైదరాబాద్ ఫార్మా సిటీని ఏర్పాటు చేస్తున్నామని, అంతర్జాతీయ ప్రాధాన్యత ఉన్న ప్రాజెక్టుకు కేంద్రం మద్దతు లేదన్నారు. లైఫ్ సైన్సెస్.. డిజిటల్ డ్రగ్ డిస్కవరీ వైపు వెళ్తోందని, ఐటీ, ఫార్మారంగం కలిసి పని చేయాల్సి ఉంటుందన్నారు.

త్వరలోనే కొత్త గ్రామ పంచాయతీలకు పక్కా భవనాలు : మంత్రులు

హైదరాబాద్, మే 23: త్వరలోనే రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు పక్కా భవనాలు, రోడ్లు, డ్రైనేజీల వ్యవస్థను ఏర్పాటు చేస్తాం. ఇందుకు సీఎం కేసీఆర్ సరిపడా నిధులు ఇచ్చారని మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి, ఇంద్రకర్‌రెడ్డి, మల్లారెడ్డి అన్నారు. సీఎం ఆదేశానుసారం త్వరలోనే ఎస్టీ శాసన సభ్యులతో సమావేశమై ఈ అంశంపై విస్తృతంగా చర్చిస్తామన్నారు.

అలాగే నిధుల విడుదల వంటి పలు అంశాలపై చర్చించడానికి ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావుతో భేటీ కావడంతో పాటు ఎస్టీ గ్రామాల రోడ్లు, డ్రైనేజీ, కొత్త గ్రామ పంచాయతీ భవనాలు వంటి మౌలిక వసతులపై మంత్రి ఎర్రబెల్లి అధ్యక్షతన, మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, సత్యవతి రాథోడ్, మల్లారెడ్డి, ఆయా శాఖల ఉన్నాతాధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రులు మీడియాకు వివరించారు.

కొత్త గ్రామ పంచాయతీల భవనాలు, మౌలిక సదుపాయాల కోసం సీఎం కేసీఆర్ బడ్జెట్‌లో వెయ్యి కోట్లు పెట్టారు. ఆదిమ తెగల గూడాల్లో రోడ్ల కోసం పంచాయతీ రాజ్ శాఖ రూ.70 కోట్లు, గిరిజన సంక్షేమశాఖ రూ.70 కోట్లు మొత్తం 140 కోట్లు రెడీగా ఉన్నాయి. ఇవేగాక రాష్ట్రంలోని 2400 కొత్త గ్రామ పంచాయతీల్లో భవనాల నిర్మాణం కోసం రూ.300 కోట్లు, పంచాయతీరాజ్, రూ.300 కోట్లు గిరిజన సంక్షేమ నిధులు ఇవన్నీ కలిపి త్వరలోనే గిరిజన, ఆదివాసీ గూడాల్లో తండాల్లో గ్రామ పంచాయతీ భవనాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపడతామని మంత్రులు వివరించారు. అయితే, ఈ నిధులు వినియోగంపై ఎస్టీ శాసన సభ్యులతో ఒక సమావేశం నిర్వహిస్తామన్నారు. అలాగే ఆర్థిక మంత్రి హరీశ్ రావుతో ఒక భేటీ ఉంటుందని మంత్రులు తెలిపారు. ఈ లోగా ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించినట్లు మంత్రులు వివరించారు.

కెనడాలో భారీ తుఫాను.. 8 మంది మృతి

ఒట్టవా, మే 23: కెనడాలో తుపాను బీభత్సం సృష్టించింది. ఒంటారియో ప్రావిన్స్‌లో గడగడలాడించిన తుపాను ధాటికి 8 మంది ప్రాణాలు కోల్పోయారు. వేలాది నివాసాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. గంటకు 120 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచాయి. దీంతో చెట్లు, విద్యుత్ తీగలు నేలకొరిగాయి.

విద్యుత్ లేకుండా 3,50,000 మంది చీకట్లోనే ఉండిపోయారు. తుపాను కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని అధికారులు తెలిపారు. విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు మరింత సమయం పట్టే అవకాశం ఉందన్నారు. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

బుద్ధిజంతో ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లకు చెక్ : ప్రధాని మోదీ



న్యూఢిల్లీ, మే 23:భారత్ అభివృద్ధి ప్రస్థానంలో జపాన్ కీలక పాత్ర పోషిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. జపాన్‌తో భారత్ అనుబంధం సహకారం, ఆధ్యాత్మికతతో కూడినదని అన్నారు. భారత్, జపాన్ సహజ భాగస్వాములని పేర్కొన్నారు. టోక్యోలో సోమవారం భారత సంతతికి చెందిన వారిని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

తాను ఎప్పుడు జపాన్ వచ్చినా ఇక్కడి ప్రజలు ఎంతో ప్రేమతో తనను స్వాగతిస్తారని చెప్పారు. భారత్-జపాన్ బంధాన్ని ఇక్కడ నివసిస్తున్న భారత సంతతికి చెందిన మీరు బలోపేతం చేస్తున్నారని ప్రశంసించారు. మీలో చాలా మంది ఎన్నో ఏండ్ల నుంచి జపాన్‌లో నివసిస్తూ ఈ దేశ సంస్కృతిని అలవరుచుకున్నారని అన్నారు. ఇప్పటికి మీలో భారత సంస్కృతి, భాష పట్ల మీ అంకితభావం పెరుగుతున్నదని కితాబిచ్చారు.

బుద్ధుడు చూపిన మార్గంలో ప్రపంచం నడవాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. హింస, వాతావరణ మార్పుల వంటి ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లకు బుద్ధిజమే సరైన మార్గదర్శిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడి హక్కులను పరిరక్షిస్తున్నామని భారత్‌ను ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థగా మలిచామని అన్నారు. ఇక అంతకుముందు ప్రధాని టోక్యోలో ప్రముఖ పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు.

సాహితీ కిరణం ప్రపంచరికార్డులు నెలకొల్పిన శ్రీ త్యాగరాయ గానసభ

ఆహ్వానము

శ్రీ పింగళి వేంకట కృష్ణారావు రచించిన 'కృష్ణాలహరి' ఖండకావ్య సంపుటి 'చమత్కారలు' చాటువులు ఆవిష్కరణ

ముఖ్యఅతిథి : డా॥పాలకుర్తి మధుసూదనరావు
ప్రముఖ సాహితీవేత్త
విశ్రాంత డైరెక్టర్-దూరదర్శన్, హైదరాబాద్
పూర్వ సి.ఇ.ఒ. శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్

సభాధ్యక్షులు : డా॥రేవూరి అనంత పద్మనాభరావు
ప్రముఖ సాహితీవేత్త
విశ్రాంత అడిషనల్ డైరెక్టర్ జనరల్, దూరదర్శన్,ఢిల్లీ

విశిష్ట అతిథి : శ్రీ కళా వి.ఎస్.జనార్దనమూర్తి
అధ్యక్షులు-శ్రీ త్యాగరాయ గానసభ

సభాప్రారంభకులు : శ్రీ పాత్తూరి సుబ్బారావు
సంపాదకులు-సాహితీకిరణం

గౌరవ అతిథి : డా॥వై.రామకృష్ణారావు
ప్రముఖ సాహితీవేత్త

శుభాక్షాంక్షలు : శ్రీ గుదిబండి వెంకటరెడ్డి
గౌరవ సంపాదకులు-సాహితీకిరణం

ఆత్మీయ అతిథి : శ్రీ సి.హెచ్.ఎన్.ఎస్.శర్మ
సాహిత్యాభిలాషి

సభానిర్వహణ : శ్రీ పెద్దూరి వెంకటదాసు
సలహాదారులు-సాహితీకిరణం

సాంస్కృతిక కార్యక్రమం:
శ్రీ కుమ్మమూరి లక్ష్మీనారాయణ, శ్రీమతి కుమ్మమూరి లలితల వేణువు,వీణల జుగల్బంది

తేది:29.05.2022 సా॥6.00గం॥లకు,
వేదిక: కళాలలిత కళావేదిక, శ్రీత్యాగరాయ గానసభ
చిక్కడపల్లి, హైదరాబాద్

శ్రీ త్యాగరాయ గానసభ
శ్రీమతి కళాశారద దీక్షితులు
కార్యదర్శి

సాహితీకిరణం
పాత్తూరి జయలక్ష్మి
మేనేజర్,

ఆన్‌లైన్ ప్రమాదాల అంచున విశ్వ బాలలు

(మ్యాక్ ఎఫీ కార్ప్ సంస్థ తాజాగా విడుదల చేసిన 'లైఫ్ బిహైండ్ ది స్క్రీన్స్ ఆఫ్ పారెంట్స్, ట్వీన్స్ అండ్ టీన్స్' నివేదిక ఆధారంగా)

ప్రపంచ స్థాయిలో 10-14 ఏండ్ల భారతీయ బాలలు ఆన్‌లైన్ ప్రమాదపు అంచున నిలబడ్డారని, చిన్న వయస్సులోనే మెబైల్ మాచురిటీ కలిగి ఉన్నారని, తెలియకుండానే మన చిన్నారి చేతులు అంతర్జాల నీలి తెరల వలలో చిక్కుకునే అవకాశం ఉందని ఇటీవల 'మ్యాక్ ఎఫీ కార్ప్' సంస్థ విడుదల చేసిన 'లైఫ్ బిహైండ్ ది స్క్రీన్స్ ఆఫ్ పేరెంట్స్, ట్వీన్స్ అండ్ టీన్స్' నివేదిక పలు ఆసక్తికర అంశాలను వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా 10-14 ఏండ్ల పిల్లలు 76 శాతం స్మార్ట్‌ఫోన్లు ఉపయోగిస్తున్నారని, ఇండియాలో 7 శాతం అధికంగా 83 శాతం బాలలు స్మార్ట్‌ఫోన్ తెరల్లో కాలంగడుపుతున్నారని ఆసక్తికర ఫలితాలను సంస్థ విడుదల చేసింది. మన స్మార్ట్ బాలలు ఆన్‌లైన్ ప్రమాదాల అంచున నిలబడ్డారని, అంతర్జాతీయ స్థాయిలో 17 శాతం బాలలు సైబర్ బెదిరింపుల (సైబర్‌బుల్లీయింగ్)కు లోనుకాగా, 22 శాతం భారతీయ బాలలు ఈ వలలో చిక్కుకుంటున్నారని తేలింది. ప్రపంచ స్థాయిలో 90 శాతం తల్లితండ్రులు తమ పిల్లల ఆన్‌లైన్ వాడకాన్ని నియంత్రించే బాధ్యతలను అవగాహన చేసుకున్నట్లు తేలింది.

అధ్యయన అంశాలు:

ఇండియా, యూకె, జర్మనీ, అమెరికా, మెక్సికో, ఫ్రాన్స్, జపాన్, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా దేశాలకు చెందిన 15,500 మంది పేరెంట్స్,12,000 మంది బాలల అభిప్రాయాలను శాస్త్రీయంగా సేకరించి అధ్యయన నివేదికను 'మ్యాక్ ఎఫీ కార్ప్' సంస్థ తయారు చేసి ఇటీవల విడుదల చేసింది. సంస్థ చేపట్టిన అధ్యయనంలో మెబైల్ మాచురిటీ, టాప్ డివైజెస్, సైబర్ బెదిరింపులు, అకౌంట్ దొంగిలించడం/ఆర్థిక సమాచార లీకేజీలు, లింగ రక్షణ పక్షపాతం అనబడే ఐదు అంశాలను విశ్లేషించారు.

సైబర్ నేరాలు - తల్లితండ్రులే రక్షకులు:

భారతీయ బాలలు చిరుప్రాయంలోనే స్మార్ట్‌ఫోన్ వాడకానికి ఉత్సుకత చూపుతున్నారని వెల్లడైంది. ఆన్‌లైన్ మోసాలు, ఆర్థిక సమాచార లీకేజీలు, సైబర్ బెదిరింపులు,వ్యక్తిగత సమాచారం దొంగిలించడం లాంటి తీవ్ర ప్రమాదాల నుంచి పిల్లల్ని కాపాడవలసిన కనీస బాధ్యతను తల్లితండ్రులు తీసుకోవాలని సంస్థ సూచిస్తున్నది. ఆన్‌లైన్ భద్రతలకు 73 శాతం ప్రపంచ బాలలు అమ్మానాన్నల వైపుచూస్తున్నారని, తల్లితండ్రులు ఆన్‌లైన్ భద్రతలు కల్పించుటలో సతమతం అవుతున్నట్లు తేలింది. గ్లోబల్ స్థాయిలో 56 శాతం పేరెంట్స్ తమ స్మార్ట్‌ఫోన్లను పాస్‌వర్డ్‌తో రక్షించుకుంటున్నారని, 42 శాతం తల్లితండ్రులు తమ పిల్లల స్మార్ట్‌ఫోన్లను పాస్‌వర్డ్‌లతో రక్షిస్తున్నారని తేలింది. సామాజిక మాధ్యమాల్లో గ్లోబల్ స్థాయిలో 57 శాతం పేరెంట్స్ సైబర్ బెదిరింపులు, దుర్భాషలు, మోసాలకు భయపడుతున్నారని, ఇండియాలో 47 శాతం పేరెంట్స్ మాత్రమే భయపడుతున్నట్లు తేలింది. భారతీయ కుటుంబ సభ్యులు అధికంగా ఆన్‌లైన్ మోసాల అనుభవాలను వెల్లడిస్తున్నారని అధ్యయనంలో తేలింది. భారతీయ పేరెంట్స్ 33 శాతం (28 శాతం ప్రపంచ సగటు) ఆన్‌లైన్ అకౌంట్ల మోసాలను అనుభవించారని తెలుస్తున్నది. భారతీయ బాలలు 26 శాతం ఆన్‌లైల్ మోసాలను అనుభవించగా, ప్రపంచ సగటు 15 శాతం మాత్రమే ఉన్నట్లు గమనించారు. ప్రపంచ స్థాయిలో 13 శాతం పేరెంట్స్‌తో పాటు పిల్లల ఫైనాన్సియల్ సమాచారం లీక్ కాగా, 21 శాతం భారతీయ పేరెంట్స్/పిల్లలు ఆర్థిక సమాచారాలు లీక్ అయ్యాయని తెలుస్తున్నది.

పిల్లల ఆన్‌లైన్ రహస్య జీవితాలు:

భారతీయ బాలలకు స్మార్ట్‌ఫోన్లు, గేమింగ్ కన్సోల్స్ పట్ల అధిక మక్కువ చూపుతున్నట్లు తేలింది. పిల్లలు, టీన్స్ తమ వ్యక్తిగత ఆన్‌లైన్ సమాచారాలను రహస్యంగా ఉంచుకోవడానికే ఇష్టపడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 59 శాతం పిల్లలు తమ ఆన్‌లైన్ ఆక్టివిటీలను వాడిన తరువాత చెరిపివేస్తున్నారని తెలుస్తున్నది. సామాజిక మాధ్యమాల్లో అపరిచిత వ్యక్తులతో ప్రపంచ సగటు కన్న 11 శాతం అధికంగా భారతీయ బాలలు సంబంధాలను కలిగి ఉన్నట్లు తేలింది. సైబర్ బెదిరింపులకు భారతీయ బాలలు 22 శాతం (ప్రపంచ సగటు 17 శాతం) గురి అవుతున్నారని అర్థం అవుతున్నది. 26 శాతం బాలలు ఆన్‌లైన్ హిస్టరీని వాడిన అనంతరం తొలగించడం, పేరెంట్స్ సమీపానికి వచ్చినపుడు 21 శాతం పిల్లలు బ్రౌజింగ్‌ను ఆపేయడం, 15 శాతం బాలలు ఆన్‌లైన్ విషయంలో అబద్ధమాడడం, పేరెంట్స్‌కు తెలియకుండా 10 శాతం పిల్లలు సాఫ్ట్‌వేర్‌లను వాడడం గమనించారు.

లింగ-ఆధార రక్షణ పక్షపాతం:

బాలల ఆన్‌లైన్ భద్రతలో తల్లితండ్రులు బాలురు, బాలికలకు వేరు వేరుగా రక్షణలు కలిపిస్తున్నారని, బాలుర కన్న బాలికల భద్రత పట్ల అధిక ఆసక్తిని తీసుకుంటున్నారని తెలుస్తున్నది. ప్రపంచ స్థాయిలో 23 శాతం పేరెంట్స్ తమ పిల్లల ఆన్‌లైన్ హిస్టరీలను పర్యవేక్షిస్తున్నారని, వీరిలో 22 శాతం బాలికల ఆన్‌లైన్ సమాచారాలను, 16 శాతం బాలుర సమాచారాలను అమ్మానాన్నలు అవగాహన చేసుకుంటున్నట్లు తెలుస్తున్నది. పిల్లలకు సాఫ్ట్‌వేర్ అందించడంలో 44 శాతం బాలికలు, 40 శాతం బాలురను పేరెంట్స్ నియంత్రిస్తున్నట్లు తేలింది. 55 శాతం బాలికలు, 52 శాతం బాలుర కాల్స్, ఆన్‌లైన్ సమాచారాలను తల్లితండ్రులు చెక్ చేస్తున్నట్లు నివేదిక వెల్లడించింది.

కుటుంబంలోని సభ్యులు, ముఖ్యంగా పిల్లల ఆన్‌లైన్ ఆక్టివిటీలను పర్యవేక్షించాల్సిన అగత్యం పేరెంట్స్ మీద అధికంగాఉంటుందని అధ్యయన సంస్థ బాధ్యలు తెలుపుతున్నారు. అంతర్జాల సాంకేతికతను అభివృద్ధి సాధనంగా మాత్రమే వాడాలని, దారి తప్పితే భారీ మూల్యం తప్పదని తల్లితండ్రులు గమనించి, పిల్లల్ని సన్మార్గంలో పెంచాలని సూచిస్తున్నారు. స్క్రీన్ టైమ్, ఆన్‌లైన్ సైట్స్, సాఫ్ట్‌వేర్ అందుబాటు లాంటి విషయాలను పెద్దలు పర్యవేక్షించాలని తెలుసుకోవాలి.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

టమోటా ధరలకు రెక్కలు..

కిలో టమోటా ధర రూ.110లు

హైదరాబాద్, మే 23:నిత్యావసర వస్తువులు ఒక్కోసారి ఒక్కొక్కటి కొండెక్కి కూర్చుంటున్నాయి? మొన్నటి వరకు ఉల్లిపాయలు ధరలు భగ్గుమన్నాయి.. అవి తగ్గంగానే.. ఇప్పుడేమో టమోటా ధరలకు రెక్కలొచ్చాయి.. కిలో టమోటా రూ.110లు పలుకుతున్నాయి.. ఈధరలు ఇలా పెరుగుతుంటే సామాన్యుడి గుండెలు గుభేల్ మంటున్నాయి. ఇలా నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో సామాన్యుడి బతుకు భారంగా మారుతోంది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఇప్పటికే ఆయిల్ రేట్లు, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిపోయాయి. ఇలాంటి తరుణంలో టమోటా ధరలు విపరీతంగా పెరగడంతో ఇబ్బందులెదుర్కొంటున్నారు. తమిళనాడు రాష్ట్రం కోయంబేడ మార్కెట్‌లో కిలో టమోటా రూ.110లకి చేరింది. చిల్లర దుకాణాల్లో కిలో రూ.120ల వరకూ విక్రయిస్తున్నారు. ఇతర కూరగాయల ధరలు కూడా పెరిగిపోయాయి. దాంతో ఆ రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి

-మంత్రి తలసాని శ్రీనివాస్

హైదరాబాద్, మే 23: కోట్ల రూపాయల నిధులు వెచ్చించి మోండా డివిజన్‌లో పలు అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం మోండా డివిజన్‌లో నాలా బజార్‌లో రూ. 72 లక్షల వ్యయంతో చేపట్టనున్న బాక్స్ డ్రైన్ పనులు, ఓల్డ్ జైల్ ఖానా సమీపంలోని షోలాపూర్ స్వీట్ హౌస్ వద్ద 98.50 లక్షలతో చేపట్టనున్న వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ?స్థానికంగా నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మోండా డివిజన్ ఆదయ్యనగర్‌లో కోట్ల రూపాయల వ్యయంతో అని వసతులతో నిర్మించిన గ్రంథాలయ భవనం, స్పోర్ట్స్ కాంప్లెక్స్, జిమ్ సెంటర్ తో పాటు బస్తీ, కాలనీల్లో తాగునీరు, డ్రైనేజీ పైపులైన్ ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారం కోసం అంకిత భావంతో పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, డిప్యూటీ కమిషనర్ ముకుందరెడ్డి, ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ జీఎం రమణారెడ్డి, టీఆర్ఎస్ నాయకులు తలసాని స్రైలాబ్ యాదవ్, జి. నాగేందర్ (నాగులు), ఒడెల సత్యనారాయణ, రాయి వెంకటేశ్, చిత్రలేఖ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

హైదరాబాద్, మే 23: డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అధికారులకు తెలిపారు. ఈ మేరకు ఆదివారం కవాడిగూడ డివిజన్ దోమలగూడ గగన్‌మహల్‌లోని శివ ప్యాలెస్ లైన్‌లో రూ. 46లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన స్థానిక కార్పొరేటర్ గోడ్చల రచనశ్రీ, జలమండలి డీజీఎం చంద్రశేఖర్, ఏఈ శ్రీధర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇక్కడ జరుగుతున్న నాలా ప్రహరీ నిర్మాణ పనులను డిసెంబర్‌లోగా పూర్తి చేయాలని అన్నారు. వర్షాకాలం సమీపిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని అన్నారు. ఎన్నో ఏండ్లుగా శివ ప్యాలేస్ లైన్‌లో సీవరేజ్ ఇబ్బందులున్నాయని, బస్తీ వాసులు తమ దృష్టికి తీసుకురావడంతో ప్రత్యేక చర్యలు తీసుకొని నిధులు మంజూరు చేయించామని అన్నారు. 200 మీటర్ల వరకు డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించామని తెలిపారు. బస్తీలో డ్రైనేజీ, వాటర్ వర్క్స్ నిర్మాణ పనులను దశలవారీగా పూర్తి చేస్తున్నామని అన్నారు. ఎలాంటి సమస్యలున్నా నేరుగా తమ తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్‌యాదవ్, ముచ్చకుర్తి ప్రభాకర్, రాంచందర్, వల్లాల శ్రీనివాస్‌యాదవ్, రాజశేఖర్‌గౌడ్, కల్వ గోపీ, సుధాకర్ యాదవ్, కరిక కిరణ్, మధుకర్, బీజేపీ కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు మహేందర్‌బాబు, దిశ కమిటీ సభ్యుడు జి. వెంకటేశ్, ప్రభాకర్, పరిమళ్ కుమార్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వైద్యం దేశానికే ఆదర్శం

-గాంధీలో అభివృద్ధి పనుల ప్రారంభంలో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, మే 23: రాష్ట్రంలో మూడుచోట్ల రూ.7.50 కోట్లతో సంతాన సాఫల్య కేంద్రాలు ఏర్పాటుచేయనున్నట్టు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు చెప్పారు. గాంధీ, పేట్లబుర్జ్‌తోపాటు వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానల్లో ఈ కేంద్రాలను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. రూ.2.50 కోట్లతో స్థాపించబోమే ఒక్కో సంతాన సాఫల్య కేంద్రం సంతానం లేనివారికి వరంగా మారనున్నదని చెప్పారు. సర్కార్ వైద్యంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని, జాతీయ స్థాయిలో 3వ స్థానం దక్కించుకున్నదని తెలిపారు. బీజేపీ సర్కారు అధికారంలో (డబుల్ ఇంజిన్ ప్రభుత్వం) ఉన్న ఉత్తరప్రదేశ్ చివరి స్థానంలో నిలిచిందని అన్నారు. ఆదివారం గాంధీ దవాఖానలో రూ.25 కోట్లతో క్యాథల్యాబ్, ఎంఆర్ఐను మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, టీఎస్ఎంఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, డీఎంఈ డాక్టర్ రమేశ్‌రెడ్డి, దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావుతో కలిసి ప్రారంభించారు.

రూ.2.70 కోట్లతో నిర్మించే అధునాతన కిచెన్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ అమలు చేస్తున్న ప్రతి ఆరోగ్య పథకం దేశానికి ఆదర్శంగా నిలించిందని గుర్తుచేశారు. మన దగ్గర ప్రారంభించిన సింగిల్‌యూజ్డ్ డయాలసిస్ కేంద్రాలను తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా ఏర్పాటుచేయబోతున్నారని చెప్పారు. అవయవ మార్పిడి శస్త్రచికిత్సలను కార్పొరేట్‌కు దీటుగా పేదలకు అందుబాటులోకి తేవాలని గాంధీలో రూ.30 కోట్లతో ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ కాంప్లెక్స్‌ను నిర్మిస్తున్నట్టు తెలిపారు. ఇందులో 9 అత్యాధునిక థియేటర్లు ఉంటాయని, ఈ కాంప్లెక్స్‌లో ఖరీదైన ఆరు అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహిస్తారని చెప్పారు.

ప్రకృతి కోసం శాస్త్ర పరిజ్ఞానాన్ని వినియోగించడం, ఆధ్యాత్మికతతో సాంకేతికతను జోడించడం క్రియాశీల భారతీయ సిద్ధాంతం- ప్రధానమంత్రి సందేశం

న్యూఢిల్లీ, మే 23:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి జీ 80వ జన్మదిన వేడుకలను ఉద్దేశించి వీడియో సందేశం ద్వారా ప్రసంగించారు. ఈ శుభ సందర్భంగా శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి జీ మరియు ఆయన అనుచరులకు ప్రధానమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. 'హనుమత్-ద్వార్' ప్రవేశ తోరణాన్ని సాధువులు, ప్రత్యేక అతిథులు అంకితం చేయడాన్ని కూడా శ్రీ మోదీ గుర్తించారు.

పవిత్ర గ్రంథాలను ఉటంకిస్తూ, మానవాళి సంక్షేమం కోసం సాధువులు ఉద్భవిస్తారనడానికి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ జీవితమే సజీవ ఉదాహరణ అని, వారి జీవితం సామాజిక అభ్యున్నతి, మానవ సంక్షేమం తో ముడిపడి ఉందని, ప్రధానమంత్రి పేర్కొన్నారు. దత్త పీఠంలో ఆధ్యాత్మికతతో పాటు ఆధునికత కూడా పెంపొందుతోందని, ప్రధానమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. 3డి మ్యాపింగ్ తో కూడిన హనుమాన్ ఆలయాన్ని, ఆధునిక నిర్వహణతో ఏర్పాటుచేసిన "లైట్ అండ్ సౌండ్ షో" మరియు "బర్డ్-పార్క్" ను కూడా ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు. దత్త పీఠం వేదాలతో కూడిన గొప్ప అధ్యయన కేంద్రంగానే కాక, ఆరోగ్య ప్రయోజనాల కోసం సంగీతాన్ని ఉపయోగించడం కోసం ప్రభావవంతమైన ఆవిష్కరణలను చేపడుతోందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. "ఈ విధంగా ప్రకృతి కోసం శాస్త్ర పరిజ్ఞానాన్ని వినియోగించడం, ఆధ్యాత్మికతతో సాంకేతికతను జోడించడం క్రియాశీల భారతీయ సిద్ధాంతం. స్వామిజీ వంటి సాధువుల కృషికి నేను సంతోషిస్తున్నాను. ఈ రోజు దేశంలోని యువత తమ సంప్రదాయాల శక్తిని తెలుసుకుని, వాటిని ముందుకు తీసుకెళ్తున్నారు." అని శ్రీ మోదీ అన్నారు.

ఆజాదీ-కా-అమృత్-మహోత్సవ్ జరుపుకుంటున్న సమయంలో వచ్చిన ఈ శుభ సందర్భంగా, స్వప్రయోజనం కంటే ముందు విశ్వ ప్రయోజనాన్ని పరిగణించాలని చెప్పే సాధువుల బోధనలను ప్రధానమంత్రి గుర్తు చేశారు.

''దేశం ఈరోజు 'సబ్-కా-సాత్, సబ్-కా-వికాస్, సబ్-కా-విశ్వాస్, సబ్-కా-ప్రయాస్' అనే మంత్రంతో సామూహిక ప్రతిజ్ఞలకు పిలుపునిస్తోంది. ఈ రోజు దేశం తన ప్రాచీనతను కాపాడుకుంటూ, ప్రచారం చేస్తోంది. అదే సమయంలో, దాని ఆవిష్కరణ, ఆధునికతకు బలాన్నిస్తోంది. ఈ రోజు యోగా మరియు యువత భారతదేశ గుర్తింపుగా నిలిచాయి. ఈ రోజు ప్రపంచం మొత్తం మన అంకుర సంస్థలను తన భవిష్యత్తు గా భావిస్తోంది. మన పరిశ్రమ, మన 'మేక్-ఇన్-ఇండియా' ప్రపంచ వృద్ధికి ఆశాకిరణంగా మారుతున్నాయి. ఈ తీర్మానాల సాధనకు మనం కృషి చేయాలి. ఈ దిశగా, మన ఆధ్యాత్మిక కేంద్రాలు, స్ఫూర్తి కేంద్రాలుగా సేవలందించాలని నేను కోరుకుంటున్నాను." అని ప్రధానమంత్రి సూచించారు.

ప్రకృతి సంరక్షణ, పక్షుల సేవలో వారు చేస్తున్న కృషిని గుర్తించిన ప్రధానమంత్రి, దత్త పీఠం నీరు మరియు నదుల సంరక్షణ కోసం కృషి చేయాలని అభ్యర్థించారు. ప్రతి జిల్లాలో 75 అమృత్ సరోవరాలు అభివృద్ధి చేసే కార్యక్రమంలో తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు. స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమం అమలులో వారు అందిస్తున్న వారి సహకారాన్ని ప్రధానమంత్రి ప్రశంసించారు.

'అందరికీ స్వచ్ఛమైన గాలి' అనే విధానాన్ని ఒక భాగస్వామ్య మిషన్‌గా చేద్దాం: కేంద్ర మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్

న్యూఢిల్లీ, మే 23:"అందరికీ స్వచ్ఛమైన గాలి - అనే విధానాన్ని ఒక భాగస్వామ్య మిషన్ గా మార్చడానికి ఇదే సరైన సమయం. గాలి నాణ్యత మెరుగుదల ప్రయత్నాలు దేశవ్యాప్తంగా నగరాల్లో మెరుగైన గాలి నాణ్యతను సాధించడంలో సానుకూల ధోరణులను చూపించాయి. కానీ మనం అనుకున్నది సాధించాలనుకుంటే, 'జన్-భగీదారి' లేదా భాగస్వామ్య పాలన అనేది కీలకం." అని కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ పేర్కొన్నారు. ఈరోజు చెన్నైలో - నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (ఎం.సి.ఏ.పి) మరియు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, కేరళ, అండమాన్-నికోబార్, లక్షద్వీప్, పాండిచ్చేరి, డామన్-డియూ-దాదర్-నగర్ హవేలీ తో కూడిన దక్షిణ ప్రాంత చీఎ-ఎఫ్.సి. మిలియన్ ప్లస్ సిటీస్ ఛాలెంజ్ ఫండ్ (చీఎ-ఎఫ్.సి. ఎం.పి.సి.సి.ఎఫ్) సంయుక్తంగా నిర్వహించిన సెన్సిటైజేషన్-కమ్- రివ్యూ-వర్క్‌షాప్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రసంగిస్తూ, ఆయన ఈ విషయం చెప్పారు.

కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రెండు రోజుల ప్రాంతీయ వర్క్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో - కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ సహాయ మంత్రి శ్రీ అశ్విని కుమార్ చౌబే; తమిళనాడు ప్రభుత్వ పర్యావరణ శాఖ మంత్రి శ్రీ శివ.వి.మేయ్యనాథన్; పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ కార్యదర్శి, శ్రీమతి లీనా నందన్; తమిళనాడు ప్రభుత్వ పర్యావరణ, వాతావరణ మార్పు, అటవీ శాఖ, అదనపు ప్రధాన కార్యదర్శి, శ్రీమతి సుప్రియా సాహు; పర్యావరణ అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, అదనపు కార్యదర్శి, శ్రీ నరేష్ పాల్ గంగ్వార్ ప్రభృతులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ మాట్లాడుతూ, 3 మిలియన్లకు పైగా జనాభా గల చెన్నై, మదురై, తిరుచ్చి నగరాల వాయు నాణ్యత జాతీయ పరిసర వాయు నాణ్యత ప్రమాణాల పరిధిలో ఉన్నాయని పేర్కొంటూ రాష్ట్రాన్ని అభినందించారు. మండలి అధికారులందరూ ప్రతి బుధవారం శిలాజ ఇంధన రహిత వాహనాల ద్వారా కార్యాలయానికి చేరుకునే విధంగా, "ఈ-కమ్యూట్" కార్యక్రమాన్ని అమలు చేస్తున్న తమిళనాడు కాలుష్య నియంత్రణ మండలి ని కూడా ఆయన ప్రశంసించారు.

మరొక విప్లవాత్మక చర్యల్లో భాగంగా, భారతదేశం బి.ఎస్-ఎఎ ప్రమాణానికి దూసుకుపోయిందని, ఇంధనం మరియు వాహనాల కోసం దాని నిబంధనలను అనుసరించడం వాయు కాలుష్యాన్ని ఎదుర్కోవడంలో మైలురాయి విధాన నిర్ణయాలలో ఒకటి అని ఆయన నొక్కి చెప్పారు.

"ఎన్.సి.ఏ.పి. కింద, 2014-2018 నుంచి వాయు నాణ్యత డేటా ఆధారంగా దేశవ్యాప్తంగా 132 నాన్-ఎటైన్‌మెంట్ నగరాలను గుర్తించడం జరిగింది. ఈ జాబితా అన్ని పరిమాణాలు, రకాలు మరియు దక్షిణ భారతదేశంలోని నగరాల యొక్క భిన్నమైన మిశ్రమంగా ఉంది. వీటిలో ఆంధ్రప్రదేశ్ నుంచి 13 నగరాలు, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ నుంచి 4 నగరాల చొప్పున ఉన్నాయి", అని ఆయన వివరించారు.

సమగ్ర విధానం ద్వారా దాదాపు 100 నగరాల్లో గాలి నాణ్యతను మెరుగుపరచడం ద్వారా ప్రజలందరికీ స్వచ్ఛమైన గాలిని అందించాలనే ప్రధానమంత్రి నిబద్ధతను శ్రీ భూపేందర్ యాదవ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

స్థిరమైన జీవనశైలి, తగిన ప్రవర్తనలు, వైఖరులను అవలంబించడం ద్వారా గాలి నాణ్యతను మెరుగుపరిచే మిషన్ లో చురుకైన ఏజెంట్లు మారడంతో పాటు, సమాజంలో మార్పుకు ప్రతినిధులుగా వ్యవహరించాలని మంత్రి యువతకు విజ్ఞప్తి చేశారు. వాటాదారులందరి సమన్వయం, సహకారం, భాగస్వామ్యం, నిరంతర కృషితో వాయు కాలుష్య సమస్యను సమగ్రంగా పరిష్కరించడంలో ఎన్.సి.ఏ.పి. లక్ష్యాలను సాధించగలమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

టెన్త్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

కరీంనగర్ , మే 23:పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనయి. పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ సోమవారం సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హైస్కూల్, వాణి నికేతన్ బాలవికాస్ పాఠశాలల్లో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ సోమవారం తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లో ఎవరు కూడా మొబైల్ ఫోన్ లను తీసుకొని రాకుండా చూడాలని, విద్యార్థులు, ఇన్విజిలేటర్లు కోవిడ్ నిబంధనలను పాటిస్తూ మాస్క్ ను తప్పకుండా ధరించాలన్నారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులకు తెలుగు, హిందీ, ఉర్దూ మీడియంల వారిగా పశ్నా పత్రాలను సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని, వేసవి దృష్ట్యా విద్యార్థులకు చల్లని త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. ఎండ తీవ్రత వల్ల విద్యార్థులు ఎవరు కూడా ఇబ్బందులకు గురికాకుండా పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఓఎంఆర్ షీట్, పశ్నా పత్రాలను పరిశీలించారు. విద్యార్థులు పరీక్షా సమయాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అమెరికాలో శ్రీనివాస కల్యాణోత్సవాలు

తిరుమల, మే 23: లోక కల్యాణం కోసం ఉద్భవించిన శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని ఖండాంతరాలు దాటి నిర్వహించేందుకు టీటీడీ ప్రణాళికను సిద్ధం చేసింది. కొవిడ్ కు ముందు పలు దేశాల్లో స్వామివారి ఉత్సవాలను నిర్వహించిన టీటీడీ ఈ సారి అమెరికాలో జరుపాలని నిర్ణయించింది. అమెరికాలోని ఆరు రాష్ట్రాల్లో జూన్ 18 నుంచి జులై 3 వతేదీ వరకు ఉత్సవాలను నిర్వహించనున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు.

ఒట్లో భాగంగా జూన్ 18న శాన్ ఫ్రాన్సిస్కో, 19న సియాటెల్, 25న డల్లాస్, 26న సేయింట్ లూయిస్, జులై 3న వాషింగ్టన్ డీసీ, జులై 5న న్యూ ఒరియన్స్‌లో కల్యాణోత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీకి చెందిన బోర్డు సభ్యులు, అర్చకులు, వేద పండితులు కల్యాణోత్సవంలో పాల్గొంటారని వివరించారు.

వనపర్తిలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీ

వనపర్తి, మే 23: వనపర్తిలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఇంజినీరింగ్ కాలేజీ నిర్మాణానికి సంబంధించిన లే అవుట్‌కు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇంజినీరింగ్ కాలేజీ నిర్మాణానికి సంబంధించి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డితో జేఎన్టీయూ వీసీ కట్టా నర్సింహారెడ్డి, రిజిస్ట్రార్ మంజూర్ హుస్సేన్, జోనల్ కమిషనర్ శంకరయ్య సమావేశమై చర్చించారు.

ఏఐసీటీఈ మార్గదర్శకాలకు అనుగుణంగా మౌలిక వసతులు, సౌకర్యాలను కల్పించనున్నారు. ఇంజినీరింగ్ కాలేజీ భవన నిర్మాణం పూర్తయ్యే వరకు పీజీ కాలేజీలో తరగతులు నిర్వహించనున్నారు. ఇంజినీరింగ్ కాలేజీ పరిపాలనా భవనంగా వనపర్తి పాలిటెక్నిక్ కాలేజీ కొనసాగనుంది. ఇంజినీరింగ్ సీట్లు 300, బీ ఫార్మసీ సీట్లు 60 అందుబాటులోకి రానున్నాయి. ఈ విద్య

దళిత మహిళల విద్యకై ఎనలేని కృషి చేసిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ..!

-అధికారికంగా భాగ్య రెడ్డి వర్మ జయంతి వేడుకలు .

-జిల్లా అదనపు కలెక్టర్ రాజర్షి షా.

-అధికారికంగా భాగ్య రెడ్డి వర్మ జయంతి వేడుకలు

సంగారెడ్డి, మే 23(నేటి నిజం ప్రతినిధి) సామాజిక వివక్షత నిర్మూలనకు కృషి చేసిన గొప్ప వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ అని ,వారి జీవితం అందరికీ స్ఫూర్తి దాయకమని అద్దనపు కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు.

ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలోఅదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి లు భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా రాజార్షి మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి దళిత మహిళల విద్య కై భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారన్నారు. భాగ్యరెడ్డి వర్మ 134 జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిందని, ఆ మేరకు అధికారికంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. భాగ్య రెడ్డి వర్మ 1906-1933 మధ్య హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి పాటుపడ్డార న్నారు.

అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ దళిత చైతన్యానికి ప్రతీక, భాగ్యరెడ్డి వర్మ యని, దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ అడుగుజాడల్లో నడవాలని, ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు.

ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, దళిత సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, మే 23:ఉత్తరప్రదేశ్ లోని సిద్ధార్థ నగర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రధానమంత్రి సంతాపం వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ సిద్ధార్థనగరర్ రోడ్డు ప్రమాద బాధితులకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఎక్స్ గ్రేషియా ప్రకటించారు.

ఇందుకు సంబంధించి ప్రధానమంత్రి ఒక ట్వీట్ చేస్తూ...

"ఉత్తరప్రదేశ్‌లోని సిద్ధార్థనగర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదం చాలా బాధాకరం. మృతుల కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. ఈ తీవ్ర నష్టాన్ని భరించే శక్తిని దేవుడు వారికి ఇవ్వాలని కోరుకుంటున్నాను. అలాగే గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను: ఖఓ ఏ నిజీతీవనిటతీజీఎనీటతి"

ఉత్తరప్రదేశ్ లోని సిద్ధార్థనగర్ రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి సమీప బంధువులకు పి.ఎం.ఎన్.ఆర్.ఎఫ్ కింద రెండు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా, గాయపడిన వారికి ఒక్కొక్కరికి 50 వేల రూపాయలను ప్రధానమంత్రి ప్రకటించారు.

ఆదర్శనగర్ వాసుల ఇక్కట్లు, పట్టించుకోని అధికారులు

హైదరాబాద్, మే 23:తాండూరు పట్టణంలో ఆదర్శం అని పేరు ఉన్న ప్రాంతం అది. అదే ప్రాంతంలో మురుగునీరుతో భారీ చెరువుగా కనిపించే కుంటను ఆదర్శ నగర్ కుంట అని పిలుస్తారు. ఇదే స్థలంలో ఆధునిక పార్కు ఏర్పాటు చేయాలన్నదే పాలకుల, అధికారుల లక్ష్యం. మరి ఇంతటి ప్రాధాన్యమున్న ప్రాంతానికి కంపు ఇంపుగా మారింది. గతంలో ఈ కుంటలో చేపలను వదిలేవారు.. వారం రోజు పట్టుకొచ్చి అమ్మేవారు. ఇటీవలే కురిసిన భారీ వర్షాల కారణంగానో.. ఇతర కారణాలేమో తెలియదు గాని కుంట కంపుకొడుతోంది. ఎంతలా అంటే స్థానికుల ముక్కుపుటలు అధిరేలా.

ఇంతటి కంపును భరించలేని స్థానికులు మొదట వార్డు కౌన్సిలర్ దృష్టికి తెచ్చారు. కాలనీ వాసుల బాధలు విన్న కౌన్సిలర్ మున్సిపల్ అధికారులతో పాటు ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసువకచ్చారు. అయినా కూడ సంబంధిత అధికారులు స్పందించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు కాలనీ వాసులు సైతం సమస్యను పరిష్కరించలేకపోతున్నారని పాలకులు, అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కంపు వాసన నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రైతుల్లో అసహనం..

హైదరాబాద్, మే 23: వ్యవసాయ భూముల రికార్డులను ప్రక్షాళన చేయడంతో పాటు వాటి నిర్వహణ నిమిత్తం ప్రభుతం మూడు నెలల పాటు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. ఆతరువాత ధరణి విధానాన్ని అమల్లోకి తీసుకవచ్చింది. 2020 అక్టోబర్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ధరణి వెబ్ పోర్టల్‌ను అమలు చేయడం ప్రారంభించింది. అప్పటి నుంచి వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ బాధ్యతలను మండల తహసీల్దార్లకు అప్పగించారు. మీసేవ ద్వారా వ్యవసాయ భూములను విక్రయించే వారు స్లాట్ బుకింగ్ చేసుకొని తహసీల్దార్ కార్యాలయానికి వస్తే అక్కడ మండల తహసీల్దార్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. రిజిస్ట్రేషన్ అయిన కొద్ది క్షణాల్లోనే రెవెన్యూ రికార్డులలో పేరు మార్పిడి కూడా జరిగిపోతుంది. అక్కడే కొత్త పాస్ పుస్తకం ప్రింట్‌ను కూడా కొనుగోలు దారులకు అందజేస్తారు. రిజిస్ట్రేషన్ పూర్తి అయిన వారం రోజులలో ఇంటికి కొత్త పాస్ పుస్తకం పోస్ట్‌లో వస్తుంది. ధరణి పనితీరులో ఎలాంటి సమస్య లేదు. ఈ విధానంతో వ్యవసాయ భూములను కొనుగోలు చేసిన వారు చాలా సంతోషంగా ఉన్నారు. గతంలో రిజిస్ట్రేషన్ అయిన తరువాత ముటేషన్‌కు నెలల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఆ తరువాత పాస్ పుస్తకాల కొరకు మరికొంత కాలం అధికారుల చుట్టూ తిరగాల్సివచ్చేది. ఇందుకు రెవెన్యూ అధికారులు.. సిబ్బందికి భారీగా మా మూళ్లు ఇచ్చుకోవాల్సి వచ్చేది. ప్రస్తుతం ఈ బాధలన్ని దూరం అయ్యాయి. అయితే ధరణిలో వ్యవసాయ భూముల వివరాల నమోదు సమయంలో భారీగా తప్పులు జరిగాయి. అప్పటి వరకు వ్యవసాయ భూమి కలిగి ఉన్న రైతులకు భూమి లేనట్లు నమోదైంది. ఒక రైతులకు తక్కువ విస్తీర్ణం నమోదు కాగా మరికొందరికి ఎక్కువ భూమి ఉన్నట్లు నమోదు చేశారు.

ఒక సరే నెంబర్‌లో ఉన్న భూమి కంటే ఎక్కువ మొత్తం ఉన్నట్లు నమోదు చేసి పాస్ పుస్తకాలను జారీ చేశారు. ప్రభుత్వ భూములకు సంబంధించి గతంలో ఎవరికి అసైన్డ్ చేయకపోయినా ధరణిలో భూవివరాల నమోదు సమయంలో పెద్దఎత్తున అసైన్డ్ చేసినట్లు పేర్లను నమోదు చేశారు. గతంలో రెండు లేదా మూడు సర్వే నెంబర్లలో భూమి ఉన్నట్లు ప్రభుతం పాస్ పుస్తకాలను జారీ చేసింది.

ధరణి వచ్చిన తరువాత వాటిలో కొన్ని సరే నెంబర్లలో ఉన్న భూమి కనిపించడం లేదు. ఒక సర్వే నెంబర్‌లో కొంత భూమి పై కేసు ఉంటే అట్టి సర్వే నెంబర్‌లో ఉన్న మొత్తం భూమిని నిషేధిత జాబితా లో ఉంచారు. ధరణికి ముందు వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి నేటికీ ముటెషన్ సమస్యలు ఎదురవు తున్నాయి. గతంలో ప్రభుత్వ అవసరా లకు రైతుల నుంచి భూములను ప్రభుతం సేకరించింది. అలాంటి వాటికి తిరిగి పాస్ పుస్తకాలను జారీ చేసి ధరణిలో నమోదు చేశారు. చాలా సరే నెంబర్ల వివరాలు గతంలో రెవెన్యూ రికార్డులలో ఉండగా ప్రస్తుతం ధరణిలో కనిపించడం లేదు. మాజీ సైనిక ఉద్యోగులు, స్వాతంత్ర్య సమరయోధులకు గతంలో ప్రభుతం 5 ఎకరాల వరకు ప్రభుత భూమిని అసైన్డ్ చేసింది. పదేళ్ల తరువాత వాటిని విక్రయించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ప్రస్తుతం అట్టి భూములన్నింటిని నిషేధిత జాబితాలో పెట్టారు.

రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం చూసేందుకు ధరణిలో ప్రభుత్వం మార్పులు చేర్పులు చేస్తోంది. ఇటీవల కూడా కొన్ని సమస్యల పరిష్కారానికి కొత్తగా మోడ్యూల్స్‌ను పొందుపరిచారు.

అయితే ధరణిలో సమస్యలు ఎదుర్కొంటున్న రైతులు వాటి పరిష్కారం నిమిత్తం గత ఏడాది కాలంగా రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ నేతృత్వంలో నిర్వహించే ప్రజావాణికి వందల సంఖ్యలో ధరణి సమస్యలు వస్తున్నాయి. ధరణి సమస్యల పరిష్కారం కొరకు జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం పరిమితంగానే అధికారాలు కట్టబెట్టింది. దీంతో రైతుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ధరణిపై అన్ని పార్టీలు నిరసన కార్యక్రమాలను చేపట్టాయి. ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రైతు డిక్లరేషన్‌లో ధరణిని రద్దు చేస్తామని ప్రకటించడం అందరి దృష్టిని ఆకర్షించింది. కొందరు రాజకీయ నేతలు.. భూ మాఫియా చేతిలో ఉన్న వందల ఎకరాల భూములకు హక్కులు లేకపోవడంతో ధరణిలో అలాంటి భూముల వివరాలు లేకపోవడంతో ధరణిని తప్పించాలనే డిమాండ్‌ను ముందుకు తీసుకవస్తున్నారు. అయితే ధరణి విధానాన్ని కొనసాగిస్తూనే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను స్పెషల్ డ్రైవ్ పెట్టి పరిష్కరిస్తే సరిపోతుందనే అభిప్రాయం ప్రజల నుంచి వ్యక్తమవుతోంది.

థామస్ కప్, ఉబెర్ కప్ క్రీడాకారుల బృందంతో మాట్లాడిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, మే 23:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ థామస్ కప్, ఉబెర్ కప్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ బృంద సభ్యులతో సమావేశమయ్యారు. వారు థామస్ కప్, ఉబెర్ కప్ సందర్భంగా తమ అనుభవాలను పంచుకున్నారు. క్రీడాకారులు తమ క్రీడకు సంబంధించిన వివిధ అంశాలు, బాడ్మింటన్ మాత్రమే కాకుండా తమ జీవితానికి సంబంధించిన పలు విషయాలను వారు ప్రస్తావించారు.

ప్రధానమంత్రిచేత గొప్పగా గుర్తింపు పొందడం పట్ల గర్వంగా ఉందని క్రీడాకారుడు కిడాంబి శ్రీకాంత్ అన్నారు. జట్టుకు నాయకత్వం వహించిన కెప్టెన్‌ను అతని నాయకత్వ శైలి, సవాళ్ల గురించి ప్రధానమంత్రి అడిగి తెలుసుకున్నారు. జట్టులోని ప్రతి ఒక్కరూ అద్భుతమైన పనితీరు కనబరుస్తున్నారని, ఒక బృందంగా వారిలోని ప్రతిభను వెలికితీయడం జట్టు లక్ష్యమని అన్నారు. కీలక నిర్ణయాత్మక మ్యాచ్ లో ఆడే అవకాశం దక్కినందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ప్రపంచ నెంబర్ 1 ర్యాంకింగ్ గురించి, థామస్ కప్ గురించి ప్రధానమంత్రి అడగగా అందుకు బదులిస్తూ శ్రీకాంత్, ఈ రెండు కీలక మైలురాళ్లను సాధించడం తన కల అని, ఆ రెండింటినీ తాను సాధించినట్టు చెప్పారు. గత సంవత్సరాలలో పెద్దగా ప్రతిభకనరబచనందున థామస్ కప్ గురించి పెద్దగా అనుకునే వారు కాదని ప్రధానమంత్రి అన్నారు. ఈ బృందం సాధించిన విజయం జనంలోకి ఎక్కడానికి కొంత సమయం పడుతుందన్నారు.

" దేశ ప్రజలందరి తరఫున నేను మిమ్మలనందరినీ అభినందిస్తున్నాను. దశాబ్దాల తర్వాత భారత పతాకాన్ని గట్టిగా ప్రతిష్ఠించారు. ఇది చిన్న విషయం కాదు. జట్టును కలసికట్టుగా ఉంచి విపరీతమైన ఒత్తిడిని ఎదుర్కొనవలసి రావడం సామాన్య విషయం కాదు. దీనిని నేను అర్థం చేసుకోగలను. నేను మిమ్మల్ని ఫోన్ లో అభినందించాను. ఇప్పుడు మిమ్మలను వ్యక్తిగతంగా అభినందించడం సంతోషంగా ఉంది.

సాత్విక్ సాయిరాజ్ రాంకి రెడ్డి గత పది రోజులుగా తన ఆనందాన్ని, పడిన శ్రమను తెలియజేశారు. జట్టు సహాయక సిబ్బంది నుండి తనకు లభించిన అద్భుత మద్దతును అతను గుర్తుచేసుకున్నారు. జట్టు విజయ క్షణాలను ఇప్పటికీ మననం చేసుకుంటున్నట్టు చెప్పారు. ప్రధానమంత్రి వారితో తన ఆనందాన్ని పంచుకున్నారు . పతకాన్ని సాధించిన ఆనందంలో నిద్రలేకుండా గడిపిన జట్టు సభ్యుల ట్వీట్లను ఈ సందర్భంగా ప్రధానమంత్రి గుర్తు చేసుకున్నారు. రాంకి రెడ్డి తన పనితీరును కోచ్ లకు వివరించారు. పరిస్థితులకు అనుగుణంగా సర్దుకుపోయే తీరు పట్ల ప్రధాని రాంకిరెడ్డిని అభినందించారు. భవిష్యత్ లక్ష్యాల సాధనకు అతనికి శుభాకాంక్షలు తెలిపారు.

చిరాగ్ శెట్టి కూడా తన టోర్నమెంట్ ప్రయాణాన్ని వివరించారు. అలాగే ఒలింపిక్ బృందంతో కలిసి ప్రధానమంత్రి నివాసానికి వచ్చిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఒలింపిక్ క్రీడలలో కొంతమంది క్రీడాకారులు పతకాన్ని సాధించలేకపోవడం పట్ల నిరాశకు గురైన విషయాన్ని గుర్తించానని ప్రధానమంత్రి అన్నారు. అయితే క్రీడాకారులు పట్టుదలతో ఉన్నారని, వారు ఇప్పుడు అందరి అంచనాలను నిజం చేశారని అన్నారు. ఒక పరాజయం తో అంతా ముగిసిపోదని, పట్టుదల, జీవితం పట్ల మంచి దృక్పథం ఉండాలన్నారు. అలాంటి వారికి విజయం అనేది సహజసిద్ధంగా లభిస్తుంది. దీనిని మీరు సాకారం చేసి చూపారు అని ప్రధానమంత్రి అన్నారు. రాగల రోజులలో జట్టు సభ్యులు మరిన్ని విజయాలు సాధిస్తారని ప్రధానమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. బాగా ఆడాలి, బాగా వికసించాలి అని ఆయన అన్నారు. ఆ రకంగా క్రీడా ప్రపంచంలోకి తీసుకెళ్లాలని ఆయన అన్నారు. ఇక ఇండియా ఎందులోనూ వెనకబడదు. మీ విజయాలు క్రీడలలో రాగల తరాలకు స్ఫూర్తినివ్వను న్నాయి, అని ప్రధానమంత్రి అన్నారు.. విజయం సాధించిన అనంతరం ప్రధాన మంత్రితో ఫోన్ లో మాట్లాడుతూ హామీ ఇచ్చిన విధంగా బాల్ మిఠాయి తీసుకువ చ్చినందుకు లక్ష్యా సేన్ కు ప్రధానమంత్రి కృతజ్ఞతలు తెలిఎ ారు. గతంలో యువజన ఒలింపిక్స్‌లో గెలిచిన సందర్భంలో తాను ప్రధానమంత్రిని కలుసుకున్నానని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు థామస్ కప్ గెలుచుకున్న అనంతరం ప్రధానిని కలిసినట్టు చెప్పారు. ఇలాంటి సమావేశాలు క్రీడాకారులకు ఎంతో ప్రేరణనిస్తాయని ఆయన అన్నారు. నేను ఇండియా తరఫ/న మరిన్ని పతకాలు సాధించాలని, ఇలాగే మిమ్మల్ని కలుసుకుంటూ ఉండాలని కోరుకుంటున్నాను అని అతను అన్నాడు. టోర్నమెంట్ సందర్భంగా ఆహారం విషతుల్యం కావడం వంటి సమస్యను ఎదుర్కొవడం గురించి అడిగి తెలుసుకున్నారు. క్రీడలను ఎంచుకునే యువతకు తాను ఏం సందేశం ఇస్తారని కూడా ప్రధానమంత్రి అడిగారు. ఇందుకు సమాధానమిస్తూ లక్ష్య సేన్, వారు తమ పూర్తి దృష్టిని శిక్షణపై ఉంచాలన్నారు. లక్ష్య లక్ష్య బలాలు, సమతుల్యత గురించి అడిగి తెలుసుకున్నారు., పట్టుదలతో ఉండడానికి నేర్చుకున్న పాఠాల గురించి ,అతని సంకల్పశక్తి గురించి అడిగి తెలుసుకున్నారు.

దేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు అవుతున్న గర్వించదగ్గ క్షణాలలో ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్‌లో గెలుపొందడం ఇంకెంతో గర్వకారణమని హచ్.ఎస్.ప్రణయ్ అన్నారు. క్వార్టర్ ఫైనల్లో ,సెమీ ఫైనల్లో ఎంతో ఒత్తిడి ఎదుర్కొన్నామని జట్టు నుంచి లభించిన మద్దతుతో వీటన్నింటిని ఎదుర్కోగలిగామని అన్నారు.ప్రణయ్ లో ఒక యోధుడిని ప్రధాని గుర్తించారు. విజయం పట్ల అతని వైఖరే అతని గొప్ప బలమని ప్రధానమంత్రి అన్నారు.

జట్టులో అందరికంటే చిన్న అయిన ఉన్నతి హూడాను ప్రధానమంత్రి అభినందించారు. పతకం సాధించిన వారు, సాధించని వారు అని ప్రధానమంత్రి ఎప్పుడూ వివక్ష ప్రదర్శించలేదని ఆమెఅన్నారు. ఆమె పట్టుదలను ప్రధానమంత్రి అభినందించారు. హర్యానా నుంచి ఎంతో మంది అద్భుత క్రీడాకారులు, క్రీడాకారిణులు రావడానికి హర్యానాగడ్డకు గల ప్రత్యేకత ఏమిటని ప్రధానమంత్రి ఆమెను అడిగారు .పాలు పెరుగు అని ఆమె అనడంతో అక్కడివారందరూ ఎంతో ఆనందించారు. ఉన్నతి పేరులో ఉన్నట్టుగానే ఆమె ముందు ముందు మరింత ఉన్నత స్థాయికి చేరుకోగలదని గట్టిగా విశ్వసిస్తున్నట్టు ప్రధానమంత్రి తెలిపారు. ఆమె ఇంకా ఎంతో దూరం ప్రయాణించాల్సిఉందని అంటూ, విజయాలు ఎప్పుడూ ఆత్మ సంతృప్తికి దారితీయకుండా చూసుకోవాలని అన్నారు.

ట్రెస్సా జాలీ , తనకు లభించిన అద్భుత మద్దతుగురించి తెలిపింది. ఉబెర్‌కప్ లో మన మహిళా జట్టు ఆడిన తీరుకు దేశం గర్వపడుతోందని ప్రధానమంత్రి అన్నారు. క్రీడాకారులతో సంభాషణ ముగింపు సందర్భంగా మాట్లాడుతూ , ఈ జట్టు థామస్ కప్ గెలుచుకోవడం ద్వారా దేశానికి అద్భుత ఎనర్జీ ని అందించిందని అన్నారు. ఏడు దశాబ్దాల కల ఇప్పటికి సాకారం అయిందని అన్నారు. బ్యాడ్మింటన్ గురించి అవగాహన ఉన్నవారు ఎవరైనా ఈ విజయాన్ని సాధించాలని కలగంటారని ఈ కలని మీరు సాకారం చేశారు అని క్రీడాకారులను ప్రధానమంత్రి అభినందించారు. ఇలాంటి విజయాలు, క్రీడారంగంలో అద్భుత ఆత్మవిశ్వాసాన్ని , కొత్త శక్తిని పాదుకొల్పుతాయన్నారు. , మహా మహా కోచ్‌లు , లేదా నాయకుల వాక్ చాతుర్యంవల్ల సాధించలేని విజయాన్ని మీరు సాధించారు అని ఆయన క్రీడాకారులను కొనియాడారు..

ఉబెర్ కప్ గురించి ప్రస్తావిస్తూ, ప్రధానమంత్రి, మనం విజయం కోసం ఎదురు చూస్తున్నామంటే, అందుకు మనం తగిన ఏర్పాట్లు కూడా చేయాలని అన్నారు. ప్రస్తుతం అద్భుత ప్రతిభ కలిగిన క్రీడాకారులు త్వరలోనే మంచి ఫలితాలు సాధించనున్నారన్నారు. మన మహిళా జట్టు ఎప్పటికప్పుడు అద్భుత ప్రతిభ చూపుతూ వస్తోంది. కాస్త సమయం పట్టవచ్చు. ఈ సారి కాకపోతే వచ్చేసారి తప్పకుండా మనం విజయం సాధిస్తాం అని ఆయన అన్నారు.

దేశం స్వాంతంత్రం సాధించి 75 సంవత్సరాలు గడుస్తున్న సమయంలో మన క్రీడాకారులు సాధించిన ఈ విజయాలు , దేశంలోని ప్రతి పౌరుడిని గర్వపడేట్టు చేస్తున్నాయి. ఇప్పుడు దేశ ప్రజలు నేను ఏదైనా సాధించగలను అనే విధంగా ఉన్నారని ప్రధానమంత్రి అన్నారు. పోటీని పక్కన పెట్టి ఎవరికి వారు తమ పనితీరుపై దృష్టిపెట్టవలసిన సమయం వచ్చిందని ఆయన అన్నారు. ఇప్పుడు అంచనాల ఒత్తిడి పెరుగుతుందని , అయితే ఆ ఒత్తిడిని శక్తిగా మలుచుకోవాలని ప్రధానమంత్రి అన్నారు. దీనిని ప్రోత్సాహంగా భావించాలని ఆయన చెప్పారు.

గత 7-8 సంవత్సరాలలోమన క్రీడాకారులు సరికొత్త రికార్డులను లిఖించారని ప్రధానమంత్రి అన్నారు. ఒలింపిక్స్,పారా ఒలింపిక్స్, డెఫిలింపిక్స్ లలో మన క్రీడాకారులు అద్భుత ప్రతిభ చూపారని ప్రధానమంత్రి తెలిపారు. ఇవాళ క్రీడలకు సంబంధించిన ఆలోచనలో మార్పు వస్తోందని అంటూ ప్రధానమంత్రి, దేశంలో కొత్త వాతావరణం ఏర్పడుతోందన్నారు. ఇది భారతదేశ క్రీడారంగ చరిత్రలో సువర్ణాధ్యాయం అని ఆయన అన్నారు. ఈ చరిత్రను లిఖించడానికి మీ తరం క్రీడాకారులు, మీరే సారథులని ఆయన వారిని కొనియాడారు. ఈ ఉత్సాహం ఇలా కొనసాగుతూ ముందుకు పోవాలని అంటూ దేశంలోని క్రీడాకారులందరికీ అవసరమైన మద్దతు నిస్తామని ప్రధానమంత్రి చెప్పారు.

మున్నెన్నడూ లేనంతగా పతకాలు సాధించి చరిత్ర సృష్టించిన భారత డెఫి లింపిక్స్ బృందం

న్యూఢిల్లీ, మే 23:ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ, ఇటీవల జరిగిన డెఫి లింపిక్స్ లో పాల్గొన్న క్రీడా కారుల బృందానికి ఈరోజు తన నివాసంలో ఆతిథ్యమిచ్చారు. మున్నెన్నడూ లేని రీతిలో భారత క్రీడాకారులు బ్రెజిల్ లో జరిగిన డెఫిలింపిక్స్ లో 8 స్వర్ణ పతకాలతో పాటు మొత్తం 16 పతకాలు సాధించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్, శ్రీ నిషిత్ ప్రమాణికక్‌లు పాల్గొన్నారు

డెఫిలింపిక్స్‌లో పాల్గొన్న క్రీడాకారుల బృందంలో సీనియర్ సభ్యుడు శ్రీ రోహిత్ భకెర్ తో మాట్లాడుతూ ప్రధానమంత్రి తాను సవాళ్లను ఎదుర్కొనే తీరు , ప్రత్యర్థులను అంచనా వేసే విధానం గురించి చర్చించారు. రోహిత్ కూడా తన నేపథ్యం గురించి, క్రీడలవైపు రావడానికి తన కు స్ఫూర్తి గురించి, సుదీర్ఘకాలం ఉన్నతస్థాయి నిలుపుకోవడం గురించి ప్రధానమంత్రికి తెలిపారు..

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రముఖ బాడ్మింటన్ క్రీడాకారుడితో మాట్లాడుతూ, తన వ్యక్తిగ జీవితంలో తనకు క్రీడాకారుడే స్ఫూర్తి అన్నారు. జీవితంలో అడ్డంకులకు తలవంచకుండా పట్టుదలతో విజయాలు సాధిస్తున్నందుకు ప్రధానమంత్రి అతనిని అభినందించారు. ఈ క్రీడాకారుడి ఉత్సాహాన్నీ, వయసు పెరుగుతున్న కొద్దీ మరింత ప్రతిభను ప్రదర్శిస్తున్న తీరును ప్రధానమంత్రి అభినందించారు. అభినందనలకు పొంగిపోకుండా ఉండడం, సాధించిన విజయాలతో సంతృప్తి పొందకపోవడం క్రీడాకారుడి కీలక లక్షణమని ప్రధానమంత్రి అన్నారు. క్రీడాకారుడు ఎప్పుడూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని దానిని సాధించేందుకు కృషి చేస్తాడని అన్నారు.

రెజ్లర్ వీరేంద్ర సింగ్ , రెజ్లింగ్‌లో తన కుటుంబం చూపిన ప్రతిభ గురించి ఆ వారసత్వం గురించి తెలిపారు. బధిరుల కమ్యూనిటీలో పోటీ, అవకాశాలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వీరేంద్ర సింగ్ 2005 డెఫిలింపిక్స్ నుంచి పతకాలు సాధిస్తూ తన ప్రతిభను కనబరుస్తూ రావడాన్ని , మరింత ప్రతిభ కనబరచాలన్న ఆయన తపనను ప్రత్యేకంగా ప్రస్తావించారు.

ఒక అనుభవజ్ఞుడైన క్రీడాకారుడిగా, క్రీడను ఆసక్తిగా నేర్చుకునే వ్యక్తిగా ఆయన స్థానాన్ని ప్రధానమంత్రి ప్రశంసించారు. "మీ సంకల్ప శక్తి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తుంది. దేశంలోని యువత , క్రీడాకారులు క్రీడలలో మీరు చూపుతున్న ప్రతిభను చూసి ఎంతో నేర్చుకోవచ్చు. అత్యున్నత స్థాయికి చేరుకోవడం చాలా కష్టం, ఉన్నతస్థాయిలో ఉంటూ మరింత అభివృద్ధి చెందడానికి ప్రయత్నించడం మరింత కష్టం", అని ప్రధాన మంత్రి అన్నారు.

క్రీడలలో ప్రతిభ కనబరచడంలో తన కుటుంబ సభ్యుల మద్దతు గురించి షూటర్ ధనుష్ ప్రస్తావించారు. యోగా , ధ్యానం తనకు ఎంతగా ఉపకరించిందీ ఆయన వివరించారు. తన తల్లి తనకు మార్గదర్శి అని ఆయన అన్నారు. ధనుష్‌కు అండగా నిలుస్తున్న కుటుంబానికి,తల్లికి అభినందనలు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఖేలో ఇండియా కార్యక్రమం క్రీడాకారులకు ఎంతో సహాయపడుతుండడం పట్ల ప్రధానమంత్రి సంతోషం వ్యక్తం చేశారు.

షూటర్ ప్రియేషా దేశ్‌ముఖ్ తన క్రీడా ప్రస్థానం గురించి , తనకు తన కుటుంబం నుంచి లభించిన మద్దతు, కోచ్ అంజలి భగవత్ మద్దతు గురించి ప్రస్తావించారు. పునేకర్ ప్రియేషా అద్భుతంగా హిందీలో మాట్లాడుతుండడాన్ని కూడా ప్రధానమంత్రి గుర్తించారు.

టెన్నిస్ క్రీడాకారిణి జఫ్రిన్ షేక్ తనకు తన తండ్రి నుంచి , కుటుంబం నుంచి లభించిన ప్రోత్సాహం, మద్దతు గురించి ప్రస్తావించారు. ప్రధానమంత్రితో మాట్లాడుతున్నందుకు ఆమె తన ఆనందం వ్యక్తం చేశారు. దేశంలోని ఆడపిల్లల పరాక్రమానికి, సామర్థ్యానికి పర్యాయపదంగా ఉండటమే కాకుండా యువతులకు మీరు రోల్ మెడల్ అని ప్రధాని అమెను అన్నారు. "భారతదేశపు ఆడబిడ్డలు ఏదైనా లక్ష్యంపై దృష్టి సారిస్తే, ఏ అడ్డంకీ వారిని ఆపలేదని మీరు నిరూపించారు" అని ప్రధాన మంత్రి ఆమెను కొనియాడారు.

ఈ క్రీడాకారులుసాధించిన విజయాలు ఎంతో గొప్పవని, క్రీడలపట్ల వారికి గల ఆసక్తి భవిష్యత్‌లో వారికి మరింత ప్రతిష్ఠను తీసుకురానున్నదని ప్రధానమంత్రి ఆకాంక్షించారు. ఈ ఆసక్తి, ఉత్సాహాన్ని ఇలాగే కొనసాగించండి. ఈ ఆసక్తి దేశ పురోగతికి మరిన్ని అవకాశాలకు తలుపులు తెరుస్తుంది. ఉజ్వల మైన భవిష్యత్తుఉంటుంది అని ప్రధానమంత్రి అన్నారు. దివ్యాంగ క్రీడాకారులు అంతర్జాతీయ క్రీడలలో రాణిస్తే అది, క్రీడలలో సాధించిన దానికంటే మించి ఉన్నతమైన విజయమని అన్నారు. ఇది దేశ సంస్కృతిని, సున్నితత్వాన్ని ప్రతిఫలింపచేస్తుందన్నారు. దేశంలో వారి సామర్థ్యాలపట్ల ఎంతో గౌరవం ఉందన్నారు. అందువల్ల, మీరు క్రీడలలో సాధించిన ప్రతిభ ఇతర క్రీడాకారులు సాధించిన దానికన్న ఎన్నో రెట్లు ఎక్కువ సానుకూల ఇమేజ్‌ను పెంపొందింప చేస్తుందని ప్రధానమంత్రి అన్నారు.

క్రీడాకారులతో ముచ్చటించిన అనంతరం ప్రధానమంత్రి ట్వీట్ చేస్తూ, డెఫిలింపిక్స్‌లో దేశానికి గర్వకారణంగా నిలిచిన, దేశ ప్రతిష్ఠను ఇనుమడింపచేసిన మన ఛాంపియన్‌లతో ముచ్చటించడం మరువలేనిదని పేర్కొన్నారు. క్రీడాకారులు తమ అనుభవాలను ప్రస్తావించారు. వారిలో క్రీడలపట్ల ఆసక్తి, పట్టుదలను చూశాను. క్రీడాకారులందరికీ నా అభినందనలు అని ప్రధానమంత్రి ట్వీట్ లో పేర్కొన్నారు. మన ఛాంపియన్ల కారణంగా ఈ సారి డెఫిలింపిక్స్ ఇండియాకు అద్భుతమైనవిగా ఆయన అభివర్ణించారు.

మతసామరస్యాన్ని కాపాడే రచనలను ప్రోత్సహించాలి : వైస్ చాన్సలర్

అమరావతి, మే 23:మత సామరస్యాన్ని కాపాడే రచనల అవసరత ఎంతైనా ఉందని, అలాంటి రచనలు చేస్తున్న రచయితలను ప్రోత్సహించాల్సిన అవసరముందని దళిత సార్వత్రిక విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి అన్నారు. కొత్తపేటలోని పెన్షనర్స్ హాల్ లో ఆదివారం రాత్రి పట్టణానికి చెందిన రచయిత కనపర్తి దేవిడ్ రచించిన సాక్షాత్కారము పుస్తక ఆవిష్కరణ సభ ఘనంగా జరిగింది. సభకు డాక్టర్ కనప

శాతవాహన లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

కరీంనగర్ , మే 23:(నేటినిజం ప్రతినిధి): స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్సో పదవతరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులకు ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాతవాహన లయన్స్ క్లబ్ అధ్యక్షులు ల యన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను విద్యార్థులు నేడు పరీక్షలు వ్రాస్తున్నారని మరియు వారికి సురక్షితమైన మరియు అనువైన వాతావరణాన్ని కల్పించడం ద్వారా విజయాన్ని సునాయాసంగా సాధిస్తారని వారు అభిప్రాయపడ్డారు . విద్యార్థులకు అన్ని రకాలుగా ప్రోత్సాహాన్ని అందించుటకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు చేయూతనివ్వాలని చెప్పారు . మే మాసం అనగానే అందరికీ గుర్తుకు వచ్చేదని ఎండలని అంతటి తీవ్ర ఎండను సైతం లెక్క చేయకుండా 10 వ తరగతి విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని వారిలో మానసిక ఉల్లాసాన్ని నింపడమే లక్ష్యంగా కృషిచేయాలని మరియు తగిన వనరులను సకాలలంలో సమకూర్చి అందించినట్లయితే వారు పరీక్షలను ఎంతో ఉత్సాహంగా వ్రాయడం తో పాటు ఘనవిజయాల వైపు పయనిస్తారని అభిప్రాయపడ్డారు . విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ఎండ తీవ్రతను నుండి ఉపశమనం కల్గించడానికై మరియు రోగనిరోధక శక్తిని పెంపొందించడానికై లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేటి నుండి పరీక్షలు ముగిసే వరకు కరీంనగర్ లోని వివిధ పరీక్ష కేంద్రాల్లో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరుగుతున్నదని అందులో భాగంగా నేడు స్థానిక పాఠశాలలోని 200 మంది విద్యార్థులతో పాటు పరీక్ష సిబ్బందికి ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగినదని చెప్పారు . మొదటిరోజులో భాగంగా క్లబ్ సీనియర్ సభ్యులు లయన్ వి.జగదీశ్వరా చారి వారి సొంత ఖర్చుతో పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో లయన్ డా.మధుసూదన్ , ఎస్ మనోహరాచారి , లయన్ ఎమ్ అరవింద్ బాబు , శ్రీ లయన్ ఎమ్ . సత్యనారాయణరావు , లయన్ రాజేందర్ రెడ్డి పరీక్ష సిబ్బంది పాల్గొన్నారు .

రాజన్నను దర్శించుకున్న రంగారెడ్డి ఎమ్మెల్సీ శంబీర్ పూర్ రాజు

రాజన్న సిరిసిల్ల, మే 23:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామిని సోమవారం రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంబీర్ పూర్ రాజు దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయానికి విచ్చేసిన ఆయనకు టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట అగన్న, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్ , మార్గం ప్రవీణ్ కౌన్సిల్ మారం కుమార్ నాయకులు శాలువా కప్పి స్వాగతం పలికారు.

అనంతరం స్వామివారిని దర్శనం చేసుకున్న ఎమ్మెల్సీ రాజుకు అర్చకులు ఆశీర్వచనం చేయగా, అధికారులు రాజన్న కండువా, ప్రసాదం అందజేశారు.

డీఎస్పీ నాగేంద్రచారికి పుష్పగుచ్ఛం అందజేత

రాజన్న సిరిసిల్ల, మే 23:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నాగేంద్ర చారిని సోమవారం సోషల్ వెల్ఫేర్ హాస్టల్ ప్రిన్సిపల్ చారి,పేరెంట్స్ కమిటీకార్యదర్శి బొల్లం దేవరాజులుమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిఎస్పికి పుష్పగుచ్ఛంఅందజేసిశుభాకాంక్షలు తెలిపారు.

స్టార్ట్-అప్‌ల కోసం సింగిల్ నేషనల్ పోర్టల్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, మే 23:"ఒక దేశం, ఒకే పోర్టల్" స్ఫూర్తికి అనుగుణంగా, కేంద్ర శాస్త్ర మంత్రిత్వ శాఖ (ఇండిపెండెంట్ చార్జ్) సైన్స్ అండ్ టెక్నాలజీ; సహాయ మంత్రి (ఇండిపెండెంట్ చార్జ్) ఎర్త్ సైన్స్ మంత్రిత్వ శాఖ; ప్రధాన మంత్రి కార్యాలయం సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు ఉ పెన్షన్ల మంత్రిత్వ శాఖల సహాయమంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ రోజు బయోటెక్ పరిశోధకుల కోసం, స్టార్ట్-అప్‌ల కోసం సింగిల్ నేషనల్ పోర్టల్‌ను ప్రారంభించారు.

"బయోఆర్ఆర్ఏపీ" అనే ఈ పోర్టల్ దేశంలో జీవసంబంధ పరిశోధన ఉ అభివృద్ధి కార్యకలాపాల కోసం నియంత్రణ అనుమతిని కోరుకునే వారందరికీ ఉపయోగపడుతుంది. తద్వారా "ఈజ్ ఆఫ్ సైన్స్ ఈజ్ ఆఫ్ బిజినెస్" కోసం ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది.బయోలాజికల్ రీసెర్చ్ రెగ్యులేటరీ అప్రూవల్ పోర్టల్ (బయోఆర్ఆర్ఏపి)ని ప్రారంభించిన అనంతరం డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, భారతదేశం గ్లోబల్ బయో-మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా మారేందుకు సిద్ధంగా ఉందని, 2025 నాటికి ప్రపంచంలోని టాప్ 5 దేశాలలో స్థానం పొందుతుందని అన్నారు. ప్రత్యేకమైన బయోఆర్ఆర్ఏపీ ఐడీ ద్వారా నిర్దిష్ట అప్లికేషన్ కోసం మంజూరు అయిన ఆమోదాలను చూడటానికి కూడా పోర్టల్ వాటాదారులను అనుమతిస్తుంది. ఈ పోర్టల్ ఈజ్ ఆఫ్ డూయింగ్ సైన్స్ సైంటిఫిక్ రీసెర్చ్ ఈజ్ ఆఫ్ స్టార్ట్-అప్‌ల దిశగా ఒక అడుగు అని ఆయన అభివర్ణించారు. భారతదేశంలో యువతకు విద్యా జీవనోపాధి మార్గంగా బయో-టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందింది. దేశంలో ప్రస్తుతం 2,700 బయోటెక్ స్టార్టప్‌లు 2,500 కంటే ఎక్కువ బయోటెక్ కంపెనీలు పనిచేస్తున్నాయని ఆయన వివరించారు.

ప్రధాని మోదీ దార్శనికతకు అనుగుణంగా పోర్టల్‌ను పూర్తి ప్రభుత్వ విధానంగా ప్రారంభించడం గురించి డాక్టర్ జితేంద్ర సింగ్ వివరిస్తూ, ఈ పోర్టల్ ఇంటర్‌డిపార్ట్‌మెంటల్ సహకారాలను బలోపేతం చేస్తుంది. జీవశాస్త్ర పరిశోధన అనుమతి జారీకి సంబంధించిన వివిధ అంశాలను నియంత్రించే ఏజెన్సీల పనితీరులో జవాబుదారీతనం, పారదర్శకత సమర్థతను తీసుకువస్తుంది. బయోఆర్ఆర్ఏపీ పోర్టల్ను రూపొందించినందుకు బయోటెక్నాలజీ డిపార్ట్‌మెంట్‌ను మంత్రి అభినందిస్తూ, విధానాలను సరళంగా ప్రభావవంతంగా చేయడానికి మరిన్ని యంత్రాంగాలను రూపొందించడానికి శాఖ ప్రయత్నించాలని సూచించారు. బయోటెక్నాలజీయే కాకుండా, జీవవైవిధ్యానికి సంబంధించిన జీవసంబంధమైన పనులు, వృక్షజాలం, జంతుజాలం, అటవీ వన్యప్రాణుల సంరక్షణ రక్షణ తాజా పద్ధతులు, బయో-సర్వే జీవ వనరుల జీవ వినియోగంపై వాతావరణ మార్పుల ప్రభావం ఉందని అన్నారు. వివిధ ప్రభుత్వ ప్రైవేట్ రంగాల నుండి వచ్చిన గ్రాంట్ల ద్వారా వివిధ జీవ రంగాలలో పరిశోధనలు భారతదేశంలో తన దూరదృష్టిని నిరంతరం విస్తరిస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ పరిశోధనల్లో చాలా వరకు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ రెగ్యులేటరీ ఏజెన్సీల పరిధిలోకి వస్తాయి. ఇది పరిశోధన ప్రతిపాదనను మొదట ఆమోదించిన తర్వాత పరిశోధకుడు నిర్దిష్ట పరిశోధనను చేపడుతాడు.ఒకే పోర్టల్‌పై పరిశోధన ప్రతిపాదనకు అవసరమైన రెగ్యులేటరీ ఆమోదాన్ని ట్రాక్ చేయడానికి ప్రస్తుతం ఎటువంటి యంత్రాంగం లేదు. అందువల్ల ఇటువంటి జీవ పరిశోధనలకు మరింత విశ్వసనీయతను గుర్తింపును అందించడానికి, భారత ప్రభుత్వం ప్రతి దాని కింద వెబ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసిందని మంత్రి తెలిపారు. పరిశోధన, నియంత్రణ పర్యవేక్షణ అవసరం, "బయోఆర్ఆర్ఏపీ ఐడీ" అనే ప్రత్యేక ఐడీ ద్వారా గుర్తించడం జరుగుతుంది. పోర్టల్ ఒక గేట్‌వేగా పని చేస్తుందని రెగ్యులేటరీ క్లియరెన్స్‌ల కోసం వారి దరఖాస్తుల ఆమోద దశను చూడటానికి నిర్దిష్ట పరిశోధకుడు /లేదా సంస్థ చేపడుతున్న అన్ని పరిశోధన పనులపై ప్రాథమిక సమాచారాన్ని పరిశీలించడానికి పరిశోధకుడికి సహాయపడుతుందని ఆయన అన్నారు.

ఈ ప్రత్యేకమైన నేషనల్ పోర్టల్ గురించి విస్తృత ప్రచారం చేయాలని డీబీటీ అధికారులను డాక్టర్ జితేంద్ర సింగ్ ఆదేశించారు పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్, రెగ్యులేటరీ ఆమోదం అన్ని సూక్ష్మ నైపుణ్యాలను సంగ్రహించే లఘుచిత్రాలను రూపొందించాలని వారిని కోరారు. గ్లోబల్ బయో-మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా భారతదేశం ఎదుగుతున్నదని చెబుతూ.. ప్రపంచవ్యాప్తంగా బయోటెక్నాలజీకి సంబంధించిన టాప్ 12 గమ్యస్థానాలలో భారతదేశం ఉందన్నారు. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో 3వ అతిపెద్ద బయోటెక్నాలజీ గమ్యస్థానంగా ఉందని తెలిపారు. 2025 నాటికి, గ్లోబల్ బయోటెక్నాలజీ మార్కెట్‌లో భారతీయ బయోటెక్నాలజీ పరిశ్రమ సహకారం (2017లో కేవలం 3శాతం) 19శాతంకి పెరుగుతుందని అంచనా వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. బయో ఎకానమీ సహకారం జాతీయ జీడీపీకి కూడా గత సంవత్సరాల్లో 2017లో 1.7శాతం నుండి 2020లో 2.7శాతంకి క్రమంగా వృద్ధి చెందింది 2047 శతాబ్ది సంవత్సరంలో 25 సంవత్సరాల బయో-ఎకానమీ ప్రయాణం కొత్త శిఖరాలను తాకుతుంది.

కోవిడ్ మహమ్మారిని ప్రస్తావిస్తూ, డాక్టర్ జితేంద్ర సింగ్ భారతీయ శాస్త్రీయ సంస్థ సంస్థల బలాన్ని కొనియాడారు. కోవిడ్ 19 పరిస్థితులతో పోరాడటానికి సహాయపడే వివిధ టీకాలు, డయాగ్నోస్టిక్‌లు ఇతర సాధనాలతో తమ సంస్థలు ముందుకు వచ్చాయన్నారు. తమ రెగ్యులేటర్లు.. డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ లేదా సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ రెగ్యులేటరీ ప్రక్రియలను క్రమబద్ధీకరించడానికి అనుమతుల కోసం టైమ్‌లైన్‌లను తగ్గించడానికి అవిశ్రాంతంగా పనిచేశాయని మంత్రి తెలిపారు. దరఖాస్తు స్థితిని ఒకే చోట చూడవచ్చు కాబట్టి ఆమోదం కోసం వివిధ నియంత్రణ ఏజెన్సీలకు సమర్పించిన దరఖాస్తులను లింక్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి నొక్కిచెప్పారు. ప్రభుత్వ ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న మన పరిశోధకులు చేపడుతున్న పరిశోధన పనుల రిపోజిటరీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఇది మన శాస్త్రీయ బలం, నైపుణ్యాన్ని అర్థం చేసుకోవడంలో మాత్రమే కాకుండా శాస్త్రీయ పరిశోధన ఫలాలను పొందేందుకు వీలు కల్పించే విధానాలను రూపొందించడంలో కూడా సహాయపడుతుందని ఆయన వివరించారు.బయోటెక్నాలజీ విభాగం కార్యదర్శి డాక్టర్ రాజేష్ ఎస్ గోఖలే మాట్లాడుతూ, ఈ పోర్టల్‌లో సమర్పించిన అన్ని పరిశోధన దరఖాస్తుల కోసం బయోఆర్ఆర్ఏపీ ఐడీని రూపొందించే బయోఆర్ఆర్ఏపీ అభివృద్ధి చేశామని, ఈ బయోఆర్ఆర్ఏపీ ఐడీని ఉపయోగించి, సంబంధిత నియంత్రణ సంస్థలకు తదుపరి సమర్పణ ప్రక్రియను ప్రారంభించాలని అన్నారు. పరిశోధన అప్లికేషన్ ఆధారంగా ఇది జరుగుతుందని అన్నారు. ఈ పోర్టల్ కేవలం పరిశోధన సంబంధిత కార్యకలాపాలకు మాత్రమే అంకితం చేయబడిందని, ఉత్పత్తి, అభివృద్ధి కోసం కాదని ఆయన అన్నారు.

భక్తులతో కిక్కిరిసిన వేములవాడ రాజన్న ఆలయం

రాజన్న సిరిసిల్ల, మే 23:(నేటినిజం ప్రతినిధి):రాజన్న సిరిసిల్లలోని వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయం సోమవారం భక్తులతో కిక్కిరిసింది. వేకువజామున నుంచే భక్తులు స్నానాలు ఆచరించి, స్వామివారికి ప్రీతికరమైన కోడెమొక్కులు చెల్లించుకున్నారు. పలువురు భక్తులు కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించారు. ఆ తర్వాత క్యూలైన్లలో బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు. పలువురు భక్తులు కల్యాణాలు, చండీహోమం, సత్యనారాయణవ్రతాల్లో పాల్గొన్నారు.

వివిధ ఆర్జితసేవల ద్వారా ఆర్జిత సేవల ద్వారా ఆలయానికి సుమారు రూ.22 లక్షల ఆదాయం సమకూరిందని, స్వామివారిని 40వేల మందికిపైగా భక్తులు తరలించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో రమాదేవి ఆధ్వర్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పట్టణంలో భక్తుల తాకిడి అధికంగా ఉండడంతో వేములవాడ పట్టణ సీఐ వెంకటేశ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

రాజన్నసేవలో ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు

రాజరాజేశ్వర స్వామి వారిని ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు దర్శించుకున్నారు. ఆలయంలో వారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు ఆశీర్వచనం చేయగా, ఈవో రమాదేవి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట రాజన్న సిరిసిల్ల జిల్లా టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, వేములవాడ టీఆర్ఎస్ నాయకులు రామతీర్థపు రాజు, శ్రీకాంత్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా దివాస్ ఫిర్యాదులపై తక్షణ చర్యలు చేపడతాం-జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

రాజన్న సిరిసిల్ల, మే 23:(నేటినిజం ప్రతినిధి):ప్రజా దివాస్ ఫిర్యాదులపై తక్షణ చర్యలు చేపడతామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజాదివాస్ లో 16 ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూబాధితులకు న్యాయం చేయడానికి ప్రజదివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకుంటామని, బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఫిర్యాదులు పెండింగ్ పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఎస్హెచ్ఓ లను ఆదేశించినట్లు చెప్పారు. సివిల్ సమస్యలను కోర్టులో పరిష్కరించుకోవాలని సూచిస్తున్నారు. భూమిని నమోదు చేయమని లేదా పౌర వివాదాలకు పాల్పడాలని, పరిష్కారాలు



చేయమని పౌరులను ఎవరైనా బెదిరిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇలాంటి సంఘటనలకు సంబంధించి ప్రజలు మా కార్యాలయానికి వచ్చి పిర్యాదు చేయవచ్చన్నారు.

సివిల్ తగాధల్లో ఏ అధికారి కూడా తలదూర్చకూడదని , ఏ అధికారి ఐన సివిల్ తగాధల్లో ఇబ్బందికి గురిచేస్తే నేరుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో పిర్యాదు చేయవచ్చు అని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

ఏపీలో భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా వైద్య వ్యవస్థ

హైదరాబాద్, మే 23: దావోస్ లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో ఫ్యూచర్ ప్రూఫింగ్ హెల్త్ సిస్టమ్స్ అంశంపై ఏపీ సీఎం జగన్ మాట్లాడారు. ఏపీలో అందుతోన్న వైద్య సేవల గురించి వివరించి చెప్పారు. ఏపీలో కరోనా నియంత్రణకు కార్యాచరణ అమలు చేశామని, ఇటింటికి సర్వే చేపట్టామని తెలిపారు. కరోనా లక్షణాలు కనిపించిన వారిని గుర్తించామని అన్నారు. అలాగే, ఏపీలో ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ విషయంలో వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని, ప్రజలకు ఏవైనా వ్యాధులు వస్తే సరైన సమయంలో వైద్యం అందించడం మరో ముఖ్యమైన అంశమని తెలిపారు. ఈ రెండు అంశాల ఆధారంగా ఏపీలో వైద్య వ్యవస్థను సిద్ధం చేశామని చెప్పారు.

ఏపీలో రెండు వేల జనాభా కలిగిన ఒక గ్రామంలో విలేజ్ క్లినిక్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు, టీచింగ్ ఆసుపత్రులు చికిత్స అందిస్తాయని చెప్పారు. ఏపీలో భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా వైద్య వ్యవస్థను తీర్చి దిద్దుతున్నట్లు ఆయన వివరించారు. తమ ప్రభుత్వం రావడానికి ముందు 11 మెడికల్ కాలేజీలు ఉంటే కొత్తగా 16 మెడికల్ కాలేజీలు మంజూరు చేశామని ఆయన తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ ఇన్సురెన్స్ లో కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేస్తోందని, ఇందులో వెయ్యికి పైగా అనారోగ్య సమస్యలకు చికిత్స అందిస్తున్నారని అన్నారు. అయితే, అంతకంటే గొప్పగా ఏపీలో వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకం అమలు చేస్తున్నామని, ఇందులో 2,446 రకాల అనారోగ్య సమస్యలకు చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు.

రియల్టర్లకు 'సుప్రీం' షాక్.. ప్రభుత్వ అనుమతి లేకుంటే కఠిన చర్యలు..

హైదరాబాద్, మే 23:ఏడాది క్రితం రాష్ట్ర ప్రభుతం అనుమతి లేని లేఅవుట్‌పై కఠిన చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా అక్రమంగా వెలసిన లేఅవుట్‌లను తొలగించడంతో పాటు వాటిలోని స్థలాల రిజిస్ట్రేషన్‌లపై నిషేధం విధించింది. ఆతరువాత వీటి క్రమబద్ధీకరణకు ఎల్ఆర్ఎస్ పథకంను తీసుకవచ్చింది. ఎల్ఆర్ఎస్ పథకంపై తీవ్ర విమర్శలు రావడంతో ప్రభుత్వం వెనక్కు తగ్గింది. ఆతరువాత మరోసారి అనుమతి లేని లేఅవుట్‌లలో స్థలాలకు సంబంధించి ఉత్తరులు జారీ చేసింది.

ఇప్పటి వరకు అనుమతి లేని లేఅవుట్‌లలో స్థలాలు కొనుగోలు చేసిన వారు తిరిగి విక్రయించుకునే అవకాశం కల్పించింది. విక్రయించకుండా రియల్టర్ల వద్ద మిగిలిపోయిన స్థలాలను మాత్రం రిజిస్ట్రేషన్ చేయవద్దు అని ప్రభుతం స్పష్టం చేసింది. ప్రభుత నిర్ణయంతో రియల్టర్లపై తీవ్ర ప్రభావం పడింది. అనేక మార్లు ప్రభుత్వంకు విన్నవించినా ఫలితం లేకపోయింది. అయితే రియల్ వ్యాపారులు మాత్రం అనుమతి లేని లేఅవుట్‌లలో మిగిలిపోయిన ప్లాట్ల రిజిస్ట్రేషన్‌కు హైకోర్టును ఆశ్రయించి అనుకూలంగా ఉత్తర్వులు తీసుకవస్తున్నారు.

పెద్ద సంఖ్యలో రియల్ వ్యాపారులు ఇలాంటి ఉత్తర్వులను పొంది సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలలో రిజిస్ట్రేషన్ పూర్తి చేస్తున్నారు. హైకోర్టు ఉత్తర్వులు ఉండడంతో సబ్‌రిజిస్ట్రార్‌లు సైతం ఎలాంటి అడ్డంకులు చెప్పకుండా రిజిస్ట్రేషన్ పూర్తి చేస్తున్నారు.

హైకోర్టు ఇస్తున్న తీర్పులో కొన్ని షరతులను పాటించాలని స్పష్టం చేసింది. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లలో అనుమతి లేని ప్లాట్లను కొనుగోలు చేస్తున్నట్లు పేర్కొనడంతో పాటు ఇది విక్రయదారులు.. కొనుగోలు దారుల రిస్క్ మేరకు రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు డాక్యూమెంట్లలో పేర్కొనాలని తీర్పులో హైకోర్టు సూచించింది.

హైకోర్టు తీర్పును ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. నాలుగు రోజుల క్రితం సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది. హైకోర్టు తీర్పును కొట్టివేసింది. అనుమతి లేకుండా వెలసిన లేఅవుట్‌లలో మిగిలిపోయిన స్థలాల రిజిస్ట్రేషన్ చేయవద్దు అని సుప్రీం తన తీర్పులో పేర్కొంది. అక్రమ లేఅవుట్‌లలో స్థలాల రిజిస్ట్రేషన్ విషయంలో సుప్రీం కోర్టు రాష్ట్ర ప్రభుతంకు అనుకూలంగా తీర్పు ఇవడంతో ఈ మేరకు స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖ ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల మేరకు నడుచుకోవాలని సబ్‌రిజిస్ట్రార్లకు ఆదేశించింది. ఇక నుంచి అనుమతి లేని లేఅవుట్‌లలో విక్రయించకుండా మిగిలిపోయిన స్థలాలను ఎట్టిపరిస్థితిలో కూడా రిజిస్ట్రేషన్ చేయవద్దు అని రిజిస్ట్రేషన్‌ల శాఖ జారీ చేసిన ఉత్తర్వులలో పేర్కొన్నారు. గతంలో ఒక మారు రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్లను మాత్రం తిరిగి రిజిస్ట్రేషన్ చేసేందుకు అవకాశం కల్పించింది. సుప్రీం కోర్టు ఇచ్చిన తర్పుతో పాటు రిజిస్ట్రేషన్ శాఖ జారీ చేసిన ఉత్తర్వులు రియల్టర్లకు ప్రతికూలంగా మారిందని పేర్కొనవచ్చు.

పేదోడి ఫ్రిజ్‌లకు భలే క్రేజ్.. పెద్ద ఎత్తున అమ్ముడవుతున్న మట్టి కుండలు

హైదరాబాద్, మే 23: అది ఓ ప్రాచీన సూక్తి? ఉదయాస్తమయాలలో పోటీపడుతూ? ఉరకలు వేసే జీవితంలో కష్టతాపాన్ని తట్టుకోలేక ప్రజలు దాహం దాహం అంటున్నారు. నగరాల్లో జీవిం చేవారు. తమ శక్తి కొలది శీతలీకరణ పరికరాలను కొనుగోలు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎటుచూపిన ఐస్ క్రీమ్‌లు, పండ్లు, రసాలు, చెర ?కు రసాలతో పాటు రకాల ఫాస్ట్ డ్రింక్స్ విక్రయాలు జోరవుతున్నాయి. ఎన్నిఉన్నా మట్టి కుండలోని చల్లని నీటికి సాటి ఏదీ లేదు. కుండ పేదవాడి ఫ్రిజ్.. ఆరోగ్య రీత్యా చెప్పాలంటూ.. ఫ్రి జ్ నీటి కంటే మట్టి కుండలోని చల్లని నీరే ఎంతో శ్రేష్టం. అందుకే చాలా మంది మట్టి కుండలోని నీరు తాగడానికే ఇష్టపడుతున్నారు. వేసవి ఆరంభంలోనే ఎండలు మండి పోతున్నాయి. సూర్యుడి భగభగలకు ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. తడారిన గొంతులను తడుపుకునేందుకు చల్లని నీటి కోసం చూస్తున్నారు. పేదోళ్ల కోసం కూజాలు, కుండలు మార్కెట్లో కొలువు దీరుతున్నాయి. ఆరోగ్య రీత్యా సంపన్నులు కూడా కుండ నీటిని తాగేందుకు మొగ్గు చూపుతుండడంతో పేదవాడి ఫ్రిజ్‌లకు గీరాకీ పెరుగుతోంది.

కుండనీటితో ఆరోగ్యం..

వేసవిలోచల్లని నీరు తాగడానికి ఫ్రిజ్‌లు కొనలేని వారికోసం కుండలు సిద్ధమవుతున్నాయి. తక్కువ ఖర్చుతో కరెంట్ వినియోగం లేకుండానే కుండలు చల్లని నీటిని అందిస్తాయి. మనిషి ఆరోగ్యంపై ఎలాంటి దుష్ప్రభావం చూపకుండా వేసవి దాహార్తిని తీర్చేవీటిపై సంపన్నులు సైతం మక్కువ చూపుతున్నారు. దీంతో రోజురోజుకు కుండల వినియోగం పెరుగుతోంది. బాటసారులకు నీళ్లిందిం చే చల్లవేంద్రాల్లో సైతం పెద్ద సైజులో ఉన్న కూజాల నే వినియోగిస్తారు. అందుకే రకరకాల ఫ్రిజ్‌లు వచ్చినా మట్టి కుండల స్థానం నేటికీ పదిలగానే ఉంది.

తక్కువ ధర..

మొయినాబాద్ మండలంలోని మొయినాబాద్, కేతిరెడ్డిపల్లి,నక్కలపల్లి, చిల్కూర్, రెడ్డిపల్లి, ఎన్కెపల్లి తదితర గ్రామాల్లో మార్కెట్‌లో కుండలు లభిస్తున్నాయి. ఒక్కో కుండ రూ. 120 నుంచి 140 వరకు ధర పలుకుతోంది. కుండలో నీరు ఆరోగ్యానికి కూడా మేలని వైద్యులు చెబుతున్నరు.

నల్లగొండ జిల్లాలో దారుణం.. రెండేండ్ల బాలుడిని చంపి తల్లి ఆత్మహత్య

నల్లగొండ, మే 23:నార్కట్‌పల్లి మండలం ఔరావాణిలో విషాదం చోటు చేసుకుంది. రెండేండ్ల కుమారుడి గొంతు నుమిలి చంపిన తల్లి.. అనంతరం ఉరేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మృతులను సాత్విక్(2), దొడ్డి లాస్య(23)గా పోలీసులు గుర్తించారు.

అయితే లాస్య తన బిడ్డను చంపి, ఆత్మహత్య ఎందుకు చేసుకుందనే విషయాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. లాస్య ఆత్మహత్యతో ఆమె తల్లిదండ్రులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.

ఏసీబీ వలలో రెవెన్యూ అధికారులు.. తహసీల్దారుతో పాటు మరో ఇద్దరు అరెస్టు

కరీంనగర్ , మే 23:అవినీతి రెవెన్యూ అధికారులు ఏసీబీ కి పట్టుబడ్డారు. పట్టాదారు పాస్ బుక్ మంజూరు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా రెవెన్యూ అధికారుల పట్టుబడ్డ సంఘటన పెద్దపెల్లి జిల్లా అంతర్గాం లో చోటుచేసుకుంది. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సంపత్ కుమార్ తో పాటు ఇద్దరు రెవెన్యూ అధికారులు లంచం తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ బద్రయ్య ఆధ్వర్యంలో వలపన్ని పట్టుకున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.


తెల